నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ఆదివాసీ బిడ్డలకు ఎల్లవేళలా అందదండగా ఉంటాం : సీఎం కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 17: రాష్ట్రంలోని ఆదివాసీ బిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ -10లో నూతనంగా నిర్మించిన కుమ్రం భీం ఆదివాసీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రసంగించారు.ఆదివాసీ బిడ్డలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ భవనం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. అస్తిత్వాన్ని కోల్పోయిన తెంలగాణ తన అస్తిత్వాన్ని నిలబెట్టుకొని సొంత రాష్ట్రంగా వచ్చిన ఈ సందర్భంలో ఆదివాసీ గిరిజన బిడ్డలు, లంబాడీ బిడ్డలు అందరికీ కూడా మేం తల ఎత్తుకుని ఇది మా రాష్ట్రం, ఇది మా కుమ్రం భీం ఆదివాసీ భవన్ అని చెప్పుకునేటటువంటి మంచి కమ్యూనిటీ హాల్స్ నిర్మించాం. భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మనం నిర్మాణం చేసుకున్నాం. చాలా చాలా సంతోషం. ఈ రోజు ఈ భవనం తనతో ప్రారంభింపజేసుకున్నందుకు తెలంగాణ గిరిజన బిడ్డలందరికీ హృదయపూర్వకమైన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మనకు సమస్యలు చాలా ఉన్నాయి. భవనం కట్టుకోగానే అయిపోదు. ఇల్లు అలకగానే పండుగ కాదు. గిరిజన బిడ్డల యొక్క సమస్యలు తీరవలసిన అవసరం ఉంది.

హైదరాబాద్ ఆదివారం 18-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 41 పేజీలు:6 వెల: రూ.1/-

నేపాల్‌లో భారీ వర్షాలు.. కొండచరియలు విరిగిపడి 17 మంది మృత్యువాత

ఖాట్మండు, సెప్టెంబర్ 17: పొరుగు దేశం నేపాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో ఇప్పటి వరకు 17 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు శనివారం తెలిపారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. వరదలకు తీవ్రంగా ప్రభావితమైన సుదుర్ పశ్చిమ్ ప్రావిన్స్‌లోని అచ్చం జిల్లాలో కొండచరియలు విరిగిపడగా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటనలో మరో 11 మంది గాయపడ్డారని, మరో ముగ్గురు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు.

గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం సుర్ఖేత్ జిల్లాకు విమానంలో తరలించారు. ప్రస్తుతం గల్లంతైన వారిని ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడడం కారణంగా ప్రావిన్స్‌లోని ఏడు జిల్లాలను కలిపే భీమ్‌దుట్ట హైవేపై రాకపోకలకు అంతరాయం కలిగింది. అచ్చం కమ్యూనికేషన్ సర్వీస్ కూడా దెబ్బతింది. నేపాల్ పర్వత ప్రాంతాల్లో ముఖ్యంగా జూన్ ? సెప్టెంబర్ మధ్య వరదల కారణంగా తరుచూ కొండచరియలు విరిగిపడుతుంటాయి.

తెలంగాణ ఫుడ్స్ కార్యాలయంలో ఘనంగా సమైక్యతా వజ్రోత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 17: రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ కార్యాలయంలో సంస్థ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసగించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 17: ప్రధాని నరేంద్ర మోదీకి వ్యక్తిగతంగా, రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోదీకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సీఎం కేసీఆర్ ప్రార్థించారు. దేశానికి ఇంకా చాలా ఏండ్లు సేవ చేసేలా ఆరోగ్యంగా ఉండాలని కేసీఆర్ ప్రార్థించారు.

యుద్ధానికి ఇది సమయం కాదు.. పుతిన్‌తో మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: యుద్ధం చేయడానికి ఇది సమయం కాదు అని, ప్రపంచవ్యాప్తంగా ఆహారం, ఫెర్టిలైజర్లు, ఇంధన భద్రతా సమస్యలు ఉన్నట్లు ప్రధాని మోదీ అన్నారు. ఉజ్బెకిస్తాన్‌లోని సమరఖండ్‌లో జరుగుతున్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో పుతిన్, మోదీ మాట్లాడుకున్నారు.

ఆ సమయంలో యుద్ధం గురించి పుతిన్‌తో మోదీ కామెంట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా అటాక్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార, ఇంధన సమస్యలు ఏర్పడ్డాయి. భారత్ వ్యక్తం చేసిన ఆందోళన పట్ల రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పందించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతున్నట్లు పుతిన్ తెలిపారు.

వన్ బెల్ట్, వన్ రోడ్ కార్యక్రమానికి ఇండియా తన మద్దతును ఇవ్వలేదు. ఎస్సీవోలో రిలీజ్ చేసిన సంయుక్త డిక్లరేషన్‌పై మద్దతు ఇచ్చేందుకు ఇండియా నిరాకరించింది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, మోదీ మధ్య ఎటువంటి సంభాషణ జరగలేదు. ఇద్దరూ పబ్లిక్‌గా కనిపించినా.. ఎక్కడా ఆ ఇద్దరూ హ్యాండ్‌షేక్ ఇచ్చుకోలేదు. ఉక్రెయిన్ నుంచి భారతీయ విద్యార్థుల తరలింపు విషయంలో సహకరించిన రష్యా, ఉక్రెయిన్ దేశాలకు మోదీ థ్యాంక్స్ తెలిపారు.

చరిత్రలో నేటినిజం

కూడు గుడ్డలను నడుపు మండెకి
రోజుకు నడిపించు పంచ రోజాలు పడునే
ఇప్పటిని వర్షించి భవుడు
మోజు'x నలు పట్టును నీరిమారంగ మునన్ !!

(సెప్టెంబర్ 18 నటి పండరీబాయి జయంతి...) -రాధశ్రీ

సెల్:9494481210

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం : సీఎం కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 17: రాష్ట్రంలోని గిరిజనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, ఇందుకు సంబంధించిన జీవోను వారం రోజుల్లో విడుదల చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఎస్టీఆర్ స్టేడియంలో ఆదివాసీ, బంజారాల ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ ఆత్మీయ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి గిరిజనులు, ఆదివాసీలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కుమ్రం భీం, సంత్ సేవాలాల్ విగ్రహాలకు సీఎం కేసీఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం గిరిజనులను, ఆదివాసీలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్రాన్ని అడిగి అడిగి విసిగిపోయాం. ఇక విసిగి పోదల్చుకోలేదు. మేం వారం రోజుల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లను ఇంప్లిమెంట్ చేస్తాం. నరేంద్ర మోదీ జీవోను గౌరవిస్తావా.. ఆ జీవోనే ఉరి తాడు చేసుకుంటావా అని మనవి చేసుకుంటున్నాం. విసిగి పోయాం.. ఇక వేచి చూడలేం. వారం రోజుల్లో తప్పకుండా జీవో విడుదల చేసేస్తాం. దాన్ని అమలు చేసి గౌరవం కాపాడుకుంటావా లేదంటే దాన్ని ఉరి తాడు చేసుకుంటావా ఆలోచించుకోవాలి మోదీ అని కేసీఆర్ అడిగారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు మన గిరిజన జాతి 6 శాతం రిజర్వేషన్లు పొందింది. ఆ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఏడు సంవత్సరాలు గడించింది. ప్రధాని మోదీని అడుగుతున్నప్పటికీ స్పందన లేదు. విభజన రాజకీయాలు మొదలు పెట్టిన అమిత్ షాను అడుగుతున్నాం. మీకేం అడ్డం వస్తుంది. ఎందుకు ఆపుతున్నారు. రాష్ట్రపతి ఆమోదం చేసి పంపిస్తే ఐదు నిమిషాల్లో జీవో విడుదల చేస్తాం. బ్రహ్మాండంగా రిజర్వేషన్లు అమలవుతాయి. ఎందుకు తొక్కిపెడుతున్నారు. చేతులు జోడించి వేడుతున్నా అభ్యర్థిస్తున్నా. మా బిల్లుకు రాష్ట్రపతి ముద్ర వేసి పంపించండి అని కోరుతున్నా. రాష్ట్రపతిగా కూడా ఆదివాసీ బిడ్డనే ఉన్నారు. ఆమె బిల్లును ఆపకపోవచ్చు.

రాజ్యాంగంలో ఎక్కడా కూడా 50 శాతానికి రిజర్వేషన్లు మించొద్దని లేదు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. మరి తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదు. ఎందుకు చేతులు రావడం లేదు. ఈ సభ ఏకగ్రీవ తీర్మానం చేస్తోంది. మా బిల్లుకు రాష్ట్రపతి ముద్ర వేసి పంపించాలని కోరుతున్నాను. విద్వేష, విభజన రాజకీయాలు చేస్తున్నారు. మాకు వచ్చే న్యాయమైన హక్కు అడుగుతున్నాం.

రిజర్వేషన్ల విషయంలో పలు మార్లు నేను స్వయంగా అడిగాను మోదీని. రిజర్వేషన్లు మా న్యాయం, ధర్మం అని అడిగాను. ఏపీ నుంచి విడిపోయిన తర్వాత 6 నుంచి 10 శాతానికి గిరిజనులు పెరిగారని చెప్పినప్పటికీ ఇవ్వట్లేదు. ఈ దేశంలో 8 సంవత్సరాల్లో ఏ వర్గం ప్రజలకైనా మంచి పని చేసిందా మనం కూడా ఈ దేశంలో భాగమే కదా మన హక్కులు ఎందుకు ఇవ్వడం లేదని కేసీఆర్ అడిగారు.

ఆనాటి వీరయోధులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నా : సీఎం కేసీఆర్

నేటి తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల సందర్భంగా చిరస్మరణీయులైన ఆనాటి వీరయోధులందరినీ పేరు పేరునా తలుచుకోవడం మన కర్తవ్యం.. వారందరి ఉజ్వల స్మృతికి నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా సీఎం కేసీఆర్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు.

ఆనాటి అద్భుత ఘట్టాలు జాతి జనుల జ్ఞాపకాల్లో నిత్యం ప్రకాశిస్తూనే ఉంటాయని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ సమాజాన్ని నిరంతరం ఉద్విగ్నపరుస్తూనే ఉంటాయి. యావత్ సమాజం పోరాడిన సందర్భంలో ఆ సన్నివేశానికి కొందరు నాయకత్వం వహించడం ప్రపంచ పోరాటాలన్నింటిలో కనిపించేదే. తెలంగాణలో సైతం ఆనాడు ఎందరో యుద్ధం చేశారు. ఇంకొందరు ఆ యుద్ధానికి నాయకత్వం వహించారు. మరికొందరు సాంఘిక, సాంస్కృతిక చైతన్యాన్ని రగిలించారు. నేటి తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల సందర్భంగా చిరస్మరణీయులైన ఆనాటి వీరయోధులందరినీ పేరు పేరునా తలుచుకోవడం మన కర్తవ్యం అని సీఎం పేర్కొన్నారు.

ఆదిలాబాద్ అడవుల్లో తుడుం మోత మోగించి, అడవిబిడ్డలను ఒక్కటి చేసి, జల్ జంగల్ జమీన్ కోసం సింహగర్జన చేసిన ఆదివాసి యోధుడు కొమరం భీమ్ సాహసాన్ని సగర్వంగా తలుచుకుందాం. భూస్వాముల ఆగడాలకు బలయి పోయిన దొడ్డి కొమురయ్య అమరత్వాన్ని వినమ్రంగా గుర్తు చేసుకుందాం. తన సొంత భూమి వందల ఎకరాలను పేద ప్రజలకు పంచిన త్యాగశీలి, రైతాంగ పోరాటానికి తిరుగులేని నాయకత్వాన్ని అందించిన వీరాగ్రేసరుడు, మొదటి సార్వత్రిక ఎన్నికల్లో నెహ్రూ కన్నా అత్యధిక మెజారిటీని సాధించిన మహా నాయకుడు రావి నారాయణరెడ్డికి ఘనమైన నివాళులర్పిద్దాం. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ప్రేరణతో రాజకీయాల్లో అడుగిడి, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ను స్థాపించి, పివి నరసింహారావు వంటి ఎంతోమంది నాయకులను తీర్చిదిద్దిన స్వామి రామానంద తీర్థను స్మరించుకుందాం.

తెలంగాణ పల్లెల్లో గ్రంథాలయ స్థాపనను యజ్ఞంలా నిర్వహిస్తూ, కఠోరమైన జైలు శిక్షలకు వెరవకుండా మొక్కవోని ధైర్యంతో పోరాడిన సర్దార్ జమలాపురం కేశరావు, వట్టికోట ఆళ్వార్ స్వామిల కృషిని కొనియాడుదాం. భూపోరాటాలకు గొప్ప ప్రేరణనిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ఆవాహన చేసుకుందాం. ఐలమ్మ పోరాటానికి దన్నుగా నిలిచి, ఉద్యమాన్ని మలుపు తిప్పిన వ్యూహకర్త, వందలాది ఎకరాల తన సొంత భూమిని పేదలకు పంచిన మానవతావాది, మచ్చలేని మహానాయకుడు భీంరెడ్డి నర్సింహారెడ్డిని సవినయంగా స్మరించుకుందాం.

జనగామ సింహంగా పేరు గాంచిన నల్లా నర్సింహులునూ, జీవితాంతం పీడిత ప్రజల గొంతుకగా నిలిచి, గీత కార్మికుల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ నూ, ప్రజా పోరాటానికి సేనానిగా నిలిచిన వీర యోధుడు ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి ఆరుట్ల కమలాదేవిల త్యాగాలను సదా స్మరించుకుందాం. పోరాటంలో పాలుపంచుకోవడమే కాకుండా ఆ పోరాట చరిత్రను గొప్పగా రికార్డు చేసిన దేవులపల్లి వేంకటేశ్వర రావుతో పాటు అట్టడుగు వర్గాల మేలు కోరిన ఉద్యమకారుడిగా, పార్లమెంటేరియన్ గా, శాసనసభ్యుడిగా ఎనలేని సేవలు అందించిన బద్దం ఎల్లారెడ్డి చైతన్యాన్ని పుణికిపుచ్చుకుందాం.

నిర్బంధాలకు ఎదురొడ్డి నిలిచిన అక్షర చైతన్య మూర్తులు సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజి, మగ్దూం మొహియొద్దీన్, షోయబులా ఖాన్, బండియాదగిరి, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతుల రచనల్లోని ఉత్తేజాన్ని, ఉద్వేగాన్ని నిరంతరం నిలబెట్టుకుందాం. ఇంకా ఎందరో మహానుభావులు, తెలంగాణ సమాజంలో అద్భుతమైన రాజకీయ, సామాజిక చైతన్యాన్ని రగిలించారు తమ త్యాగాలతో చరిత్రను వెలిగించారు. వారందరి ఉజ్వల స్మృతికి నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని కేసీఆర్ స్పష్టం చేశారు.

కొన్ని శక్తులు మంటలు రగిలిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి : మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): దేశంలో ప్రతిఘాతక శక్తులు రెచ్చిపోతున్నాయని.. మతతత్వ శక్తులు తెలంగాణలో అశాంతిని సృష్టించేందుకు కుట్ర చేస్తున్నాయని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. చిల్లర రాజకీయాలతో తెలంగాణ చరిత్రను వక్రీకరించి, మలినం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే.. సెప్టెంబర్ 17 సందర్భాన్ని కూడా వక్రీకరిస్తున్నారని వాఖ్యానించారు. స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని శక్తులు మంటలు రగిలిస్తున్నాయని.. ఈ నేల శాంతి, సౌభాగ్యాలతో ఉండాలే తప్ప.. అశాంతి, అలజడులతో కాదన్నారు. మతోన్మాద శక్తుల నుంచి మరోసారి జాగ్రత్త పడాల్సిన అవసరముందని మంత్రి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు.

స్వరాష్ట్రనీ ఏర్పడ్డ ఎనిమిదేండ్లలోనే తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా, సఫల రాష్ట్రంగా తీరిదిద్దామని కేటీఆర్ తెలిపారు. నాటికి నేటికీ తెలంగాణలో వచ్చిన మార్పులకు దేశం మొత్తం మనవైపే చూస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ సహా ఎన్నో అనితరమైన పనులను సుసాధ్యం చేశామని, రాజన్న సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి , సంక్షేమంలో ముందంజలో నిలిపామని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనదక్షత, సమర్థ నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని కేటీఆర్ స్పష్టం చేశారు.

1947 సెప్టెంబర్ 17న భారత్‌లో హైదరాబాద్ విలీనమైందన్నారు. కొమురం భీం, దొడ్డి కొమురయ్య సాహసాలు మరువలేనివన్నారు. ఎందరో మహానుభావులు సామాజిక చైతన్యాన్ని రగిలించినట్టు చెప్పారు. తెలంగాణ సమాజం రాచరిక వ్యవస్థ నుంచి.. ప్రజాస్వామిక స్వేచ్ఛవైపు పయనించిందని కేటీఆర్ తెలిపారు. ఆనాటి ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పేరిట.. హైదరాబాద్ రాష్ట్రాన్ని బలవంతంగా ఏపీలో కలిపారని వ్యాఖ్యానించారు. ఏపీలో విలీనంపై హైదరాబాద్ ప్రజలు అప్పుడే ఆందోళన చెందారన్నారు. తెలంగాణ ప్రజలను ఏకం చేసి 14 ఏండ్లు సీఎం కేసీఆర్ పోరాటం చేశారనీ గుర్తు చేశారు. సుదీర్ఘ పోరాటం తర్వాత మళ్లీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. ఇప్పుడు దేశానికే టార్చ్ బేరర్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ జాతీయ స్థాయికంటే ముందుందన్నారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా నేడు తెలంగాణ ఎదిగిందన్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

స్వాతంత్ర్య సమరయోధులకు మంత్రి ఆత్మీయ పలకరింపు, సన్మానంప్రసంగం పూర్తయిన అనంతరం మంత్రి కేటీఆర్ స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వేదిక వద్దకు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్న సమరయోధుల చెంతకు మంత్రి వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

స్వాతంత్ర్య సంగ్రామంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న తీరు, ఎదుర్కొన్న ప్రతిబంధకాలను అడిగి తెలుసుకున్నారు.

మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన మంత్రి

జిల్లా కేంద్రంలో న్యాక్ ద్వారా 30 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న 25 మంది మహిళలకు మంత్రి కేటీఆర్ కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ. 6,500.

షికారు కోసం.. పార్కింగ్ చేసిన వాహనాలు చోరీ

హైదరాబాద్, సెప్టెంబర్ 17: : పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీచేసి పెట్రోలు ఉన్నంత వరకు షికారు చేసి, ఆ తర్వాత మరో బైక్‌ను చోరీ చేస్తున్న నిందితుడిని చిలకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. చిలకల గూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ నరేశ్, డీఐ నాగేశ్వరరావు, డీఎస్ఐ సాయికృష్ణ, అడ్మిన్ ఎస్ఐ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. రాంనగర్ గుండు ప్రాంతానికి చెందిన తుమ్మ ఆదిత్య అలియాస్ నాని(24) ఫొటోగ్రాఫర్. తండ్రి పందేండ్ల కిందట మరణించాడు. బాబాయ్ వద్ద ఫొటో గ్రాఫర్‌గా పనిచేశారు. బాబాయ్ కూడా జనవరిలో మరణించాడు. ఆ తర్వాత కొంత కాలం ఓ ఫొటో స్టూడియోలో పని చేశాడు. జీతం డబ్బులు రావడంలేదు. దీంతో కుటుంబ సభ్యులతో గొడవపడి కొంతకాలం సూరారంలోని ఓ హాస్టల్‌లో ఉన్నాడు. బైక్‌లపై సరదాగా షికార్లు చేయడం ఇష్టపడే ఆదిత్య..

సొంత వాహనం లేకపోవడం ఆరు నెలల కిందట మాస్టర్ కీని వినియోగించి పార్కింగ్ చేసిన వాహనాన్ని చోరీ చేశాడు. ఆ వాహనంపై పెట్రోల్ ఉనంత వరకు సరదాగా చక్కర్లు కొట్టి.. పెట్రోల్ అయిన తర్వాత ఆ వాహనాన్ని అక్కడే వదిలేసి మరో బైక్‌ను చోరీ చేశాడు. ఇలా దొంగగా మారాడు.

సంక్షేమ పథకాల అమలులో దేశానికి తెలంగాణ ఆదర్శం: మంత్రి తలసాని

మెదక్, సెప్టెంబర్ 17 : నేటినిజం (ప్రతినిధి): సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దళిత బంధు ద్వారా దళిత సమాజం అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనునిత్యం కృషిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మెదక్ కలెక్టరేట్‌లో మంత్రి తలసాని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని జాతీయ సమైక్యత ఉత్సవాల ప్రాధాన్యత ప్రజలు, విద్యార్థులకు తెలియజేయాలన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధులు మెదక్ జిల్లాలో ఎంతో మంది ఉన్నారని చెప్పారు. నిజం సర్కార్ ఆంక్షలను ధిక్కరించి ఆగస్టు 15న జాతీయ జెండాలను రెపరెపలాడించారని వెల్లడించారు.

సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని మంత్రి తలసాని చెప్పారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతుల కోసం రైతు బంధు, రైతుబీమా, ఆసరా పథకం ద్వారా అర్హులైన వారందరికీ పింఛన్లు, పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ ద్వారా లక్ష రూపాయలు,

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామని వెల్లడించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును తెలంగాణ సచివాలయానికి నామకరణం చేయడంతో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని చెప్పారు.

చుక్కా రామయ్యను సత్కరించిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 17: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్సీ, ఐఐటీ (చుక్కా) రామయ్యను రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘనంగా సత్కరించారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో కలిసి శనివారం చుక్కా రామయ్యను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలు ఆయనకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.

ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయన ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఆనాటి పోరాట స్మృతులను నెమరు వేసుకుంటూ, ఆనాటి అమరుల త్యాగాలను కీర్తిస్తూ, విలీన దినోత్సవాన్ని తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకలు, ప్రభుత్వం తరపున సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న మూడు రోజుల వేడుకలు, ఏడాది పాటు నిర్వహించే ఇతర కార్యక్రమాలను మంత్రి రామయ్యకు వివరించారు.

తెలంగాణ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లిని చుక్కా రామయ్య అభినందించారు. గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. వయోభారంతో కూడిన అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్యను జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల సందర్భంగా చుక్కా రామయ్యను మంత్రి ఘనంగా సత్కరించారు.



జలమే జీవనం - నీరే ప్రాణాధారం

(18 సెప్టెంబర్ 'ప్రపంచ జల పర్యవేక్షణ దినం' సందర్భంగా)

సౌరమండంలోని భూగ్రహంపై మాత్రమే నీరు ఉండడంతో జీవరాశుల మనుగడ సాధ్యమైందన మనకు విధితమే. ప్రాణికోటికి జలమే జీవనాధారం. ప్రాణి శరీరంలోనే కాకుండా భూగ్రహ ఉపరితలంపై కూడా 70 శాతానికి పైగా జలమే ఆక్రమించి ఉన్నది. ధరణిపై ఉన్న నీటిలో 3 శాతం మాత్రమే మానవ వినియోగ యోగ్యతను (ఫ్రెష్ వాటర్) కలిగి ఉంది. జీవకోటి మనుగడకు సార్వత్రిక ద్రావణిగా నీరే ప్రధాన ఆధారం అవుతున్నది. పర్యావరణంలో కీలక భాగంగా జలావరణం గుర్తించబడింది. జంతువృక్ష రాజ్యాలు జలంతోనే ఆరోగ్యకర జీవనం సాగిస్తున్నాయి. ధరిణిపై నీటి నిల్వల ప్రాధాన్యతలను గుర్తించిన 'అమెరికన్ క్లీన్ వాటర్ ఫౌండేషన్' ఆలోచనల ఫలితంగా 2003 నుంచి ప్రతి ఏట 18 సెప్టెంబర్‌న 'ప్రపంచ జల పర్యవేక్షణ దినం' పాటించుట ఆనవాయితీగా మారింది. భూఉపరితంపైన వాటర్ బాడీస్ మాత్రమే కాకుండా భూగర్భ జల నిల్వలను పరిరక్షించడానికి, నీటి నాణ్యతలను కాపాడడానికి, నీటి ప్రాధాన్యతలను సామాన్య ప్రజానీకానికి వివరించడానికి ఈ వేదికలను వినియోగిస్తారు. నీటి నాణ్యతలను నిర్ణయించే అంశాల్లో ఉష్ణోగ్రత, ఆమ్లత్వం, క్లారిటీ (టర్బిడిటీ), కరిగి ఉన్న ఆక్సీజన్ (డిసాల్వుడ్ ఆక్సీజన్) లాంటి ధర్మాలను పరిగణలోకి తీసుకుంటారు.

నీటిని పరిమితంగా వాడుకోవడం మానవాళి జీవన విధానం కావాలి. మనకు కలిగే అనారోగ్యాలలో సగానికి పైగా రోగాలు కలుషిత నీటి నుంచే వ్యాపిస్తాయని తెలుసుకోవాలి. మన పరిసర చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, నదులు, బావులు, సరస్సులు, సాగరాలు లాంటి వాటర్ బాడీలను దైవసమానంగా రక్షించుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా 800 మిలియన్ల ప్రజలు సురక్షిత త్రాగు నీటికి దూరంగా జీవితాలను గడుపుతున్నారు. పిల్లలు అధికంగా నీటి సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారు. నీటి నిల్వల రక్షణ, నీటి వినియోగంలో క్రమశిక్షణ, నీటి కొరతకు కారణాలను తెలుసుకొని సత్వర చర్యలు తీసుకోవడం, నీటి నాణ్యతలను కాపాడటం, పారిశుద్ధ్య సవాళ్ళను అధిగమించడం, నీటి నిల్వల ప్రాజెక్టులను నిర్మించుకోవడం, నీటిని సహజ అమూల్య వనరుగా గుర్తించడం, ప్రతికూల వాతావరణ మార్పులను నిరోధించడం లాంటి అంశాల పట్ల పిల్లల నుంచి పెద్దల వరకు సంపూర్ణ అవగాహనకు 'ప్రపంచ జల పరిరక్షణ దినం' వేదికను వినియోగించాలి. విశ్వవ్యాప్తంగా నీటి కొరత పెద్ద సమస్యగా మారనుంది. రాబోయే రోజుల్లో జలం కోసం జగడాలు జరుగుతాయని వింటున్నాం. నదీజలాల వాటాలు, పంపిణీ అంశాల ఆధారంగా ప్రాంతాలు, రాష్ట్రాలు, దేశాల మధ్య దూరాలు పెరిగిపోతుండడం చూస్తున్నాం.

పర్యావరణ మార్పులు, మహా విపత్తులతో కరువు కాటకాలు సాధారణం అయ్యాయి. నేలపై మూడొంతుల జలమే ఉన్నది. సహజ జలంలో త్రాగు నీటి లభ్యత అతి తక్కువ (3 శాతం మాత్రమే). ఉచితంగా లభించాల్సిన సురక్షిత జలం లీటరుకు కనీసం రూ. 15/- వెచ్చించాల్సి వస్తున్నది. నేడు పలు గ్రామీణ కుటుంబాలు కూడా త్రాగు నీటిని మినరల్ వాటర్ రూపంలో కొనుక్కొని వాడుకోవలసి వస్తున్నది. జీవుల మనుగడకు నీరు ఎంత ప్రధానమో, పర్యావరణ పరిరక్షణకు కూడా అంతే ముఖ్యమైందిగా గుర్తించబడింది. మన దైనందిన జీవన చక్రంలో నీటికి ప్రధాన భూమిక ఇవ్వబడింది. ఆహార పదార్థాల ఉత్పత్తికి కూడా నీరే ప్రధాన ఆధారం. వన్యప్రాణుల ఉనికి, వాతావరణ సమతుల్యత నీటి లభ్యత మీదనే ఆధారపడి ఉన్నాయి. నీటి వ్యర్థాన్ని తగ్గించడం మన కనీస బాధ్యతగా గుర్తుంచుకోవాలి. స్థానిక సంస్థల నుంచి మె?దలు కేంద్ర ప్రభుత్వం వరకు జల వనరుల పరిరక్షణకు అధిక నిధులు కేటాయించాల్సి వస్తున్నది. నీటి పొదుపు ఎంత ముఖ్యమో, నీరు కాలుష్యం కాకుండా చూసుకోవడమ కూడా అంతే ప్రధానం. పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు నీటి కాలుష్యానికి కారణం అవుతున్నాయని గమనించాలి. జలాశయాల నిర్వహణ, అడవులను రక్షించుకోవడం, నీటి పరిరక్షణ చట్టాల అమలు, నీటి రీసైక్లింగ్, వర్షపు నీటిని ఇంకుడు గుంటలు/వాటర్‌షెడ్/చెక్ డ్యామ్‌ల నిర్మాణాలతో ఒడిసి పట్టడం, గృహాల్లో నీటి వ్యర్థాలను అరికట్టడం, నీటిని అమూల్య వనరుగా భావించడం మనందరి కర్తవ్యం అని అర్థం చేసుకోవాలి. నేటి నీటి పొదుపు రేపటి ఆరోగ్యవంతమైన తరాల మనుగడకు అమూల్య వరం కావాలి. జలమే జీవనం, నీరే ప్రాణాధారమని నీటి నిల్వలకు ప్రాధాన్యతనిస్తూ, సురక్షిత నీటిని వినియోగిస్తూ, ఆరోగ్యవంతమైన మానవ సమాజాన్ని నిర్మిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి షాక్ - లైసెన్స్ రద్దు చేసిన మహారాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, సెప్టెంబర్ 17: మహారాష్ట్ర ప్రభుత్వం జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి షాక్ ఇచ్చింది. బేబీ పౌడర్ ఉత్పత్తి లైసెన్స్ ను మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ రద్దు చేసింది. ఈ పౌడర్ వల్ల శిశువుల చర్మాలపై ఇన్ఫెక్షన్ వస్తోందని తెలిపింది. ల్యాబ్ పరీక్షల సమయంలో కూడా పీహెచ్ విలువ స్టాండర్డ్ గా లేదంది. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా లైసెన్స్ ను రద్దు చేసినట్టు తెలిపింది. కోల్ కతాకు చెందిన సెంట్రల్ డ్రగ్స్ ల్యాబ్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. పూణె, నాసిక్ ల నుంచి శాంపిల్స్ ను సేకరించి పరీక్షలను నిర్వహించారు.

విద్యార్థిని కొట్టి, కాలితో తన్నిన లెక్చరర్‌పై సస్పెన్షన్ వేటు

అమరావతి, సెప్టెంబర్ 17: ఓ స్టూడెంట్‌పై చేయి చేసుకోవడంతో పాటు అతడిని కాలితో తన్నిన లెక్చరర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం ఆ లెక్చరర్‌ను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ఘటన విజయవాడ బెంజి సర్కిల్‌లోని భాస్కర్ భవన్ క్యాంపస్‌లో నిన్న జరిగింది. విద్యార్థిపై చేయి చేసుకోవడంతో పాటు కాలితో తన్నిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం ఆ లెక్చరర్‌ను విధుల నుంచి తప్పించినట్టు తెలిపింది.

తరగతిలో తోటి విద్యార్థితో మాట్లాడిన ఓ విద్యార్థిని శ్రీ చైతన్య కాలేజీ లెక్చరర్ అందరి ముందే చెంపపై చెల్లున వాయించడంతోపాటు కోపం తాళలేక కాలితో తన్నాడు. ఈ ఘటనను తరగతిలోని మరో విద్యార్థి వీడియో తీసి తల్లిదండ్రులకు పంపడంతో గొడవ పెద్దగా మారింది. శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. దీన్ని జిల్లా విద్యాశాఖ, వైల్డ్‌లైన్ అధికారులతో పాటు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇంటర్ బోర్డు స్థానిక ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జిల్లా విద్యాశాఖాధికారి రేణుక కళాశాలకు వెళ్లి ఘటనపై ఆరా తీశారు.

సదరు విద్యార్థి ఇయర్ ఫోన్స్ పెట్టుకుని పాటలు వింటున్నాడని, పలుమార్లు చెప్పినా వినకపోవడంతో కోపం వచ్చి కొట్టినట్లు లెక్చరర్ వివరించాడు. అయితే ఈ వార్తలో ఫోన్ తీసుకెళ్లేందుకు విద్యార్థులకు అనుమతి లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. అలాంటప్పుడు ఇయర్ ఫోన్స్ పెట్టుకుని పాటలు వినే అవకాశమే ఉండదని వారు వాదిస్తున్నారు. కట్టడి పేరుతో విద్యార్థులను దండించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్ మేరకు సదరు లెక్చరర్‌ను సస్పెండ్ చేసినట్లు ఆర్ఐఓ తెలిపారు.

జగన్ సంకల్పం ఎంతో గొప్పది- మంత్రి అప్పలరాజు

అమరావతి, సెప్టెంబర్ 17: సీఎం జగన్ సంకల్పం ఎంతో గొప్పదని ఏపీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఆయన మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. ప్రజలకు ఏం చేస్తే మంచిదో జగన్ కు బాగా తెలుసు అన్నారు. శివరామకృష్ణ కమిటీ సూచన మేరకే వికేంద్రీకరణ చేపట్టామన్నారు. రాజధాని నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలదేనని కేంద్రం అఫిడవిట్ లో చెప్పిందన్నారు. మూడు రాజధానులపై సుప్రీంకోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. అవసరమైతే అసెంబ్లీలో మళ్లీ బిల్లు పెట్టి మూడు రాజధానులతో అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామన్నారు.

జనసేన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

అమరావతి, సెప్టెంబర్ 17: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు జాతీయజెండాను ఆవిష్కరించి, అమరవీరులను స్మరించుకుని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు రామ్ తాలూరి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, మహిళా విభాగం రాష్ట్ర ఇంచార్జి కావ్య, యువజన రాష్ట్ర అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నాయక్, గ్రేటర్ కమిటీ సభ్యులు, రాష్ట్ర నాయకులు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృధి, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి తలసాని యాదవ్‌చే జాతీయ పతాకం ఆవిష్కరణ

మెదక్, సెప్టెంబర్ 17 : నేటినిజం ప్రతినిధి):తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ లో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృధి, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి తలసాని యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో అంతర్భాగం కానీ పరిస్థితులలో ఉద్రుత స్థాయిలో ఉద్యమాలు జరిగాయని అందులో మన మెదక్ జిల్లా నుండి యోధులు పాల్గొన్నారని అన్నారు. మెదక్ పట్టణానికి చెందిన చోళ్ల లింగయ్య ఇంజనీరు ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్నారని, అలాగే వెల్దుర్తి మాణిక్య రావు తన రచనల ద్వారా ప్రజలలో చైతన్యం నింపారని అన్నారు. తోలి ఆంధ్ర మహాసభలు ఉమ్మడి మెదక్ జిల్లా జోగిపేటలో జరిగాయి గుర్తు చేశారు. ఎందరో యోధుల త్యాగాల ఫలితంగా 1948 లో ఇదే రోజు హైదరాబాద్ సంస్థానం దేశంలో భాగస్వామ్యమైందని, ఆనాటి రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్య పరిపాలన సాగినన్తూ స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవలే స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను రాష్ట్రంలో 15 రోజుల పాటు ఘనంగా నిర్వహించారని, అదేవిధంగా తెలంగాణ సమైక్యతా స్ఫూర్తిని అందరికి చాటిచెప్పాలని ఈ నెల 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు తెలంగాణా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన జూన్ 2, 2014 నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వినూత్నంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రచించి అమలు పరుస్తూ రాష్ట్రాన్ని దేశంలో అన్ని రంగాలలో ముందుచుతున్నారని అన్నారు.

రైతుల సంక్షేమాన్ని కాంక్షించి రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ వంటి పధకాలను అమలు చేయడమే గాక రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఆకర్షణీయమైన మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ఆదుకుంటున్నదని . అదేవిధంగా సామాజిక భద్రతలో భాగంగా ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదిము బారక్, కె.సి.ఆర్. కిట్, గొర్రెల పంపిణి, మత్స్యకారుల సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు అమలు పరుస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాడని అన్నారు. ముఖ్యంగా గిరిజనుల (షెడ్యూల్డ్ తెగల) అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తూ తాండాలను గ్రామా పంచాయతీలుగా చేస్తూ అవసరమైన సి.సి.రోడ్లు, మురుగు కాలువలు నిర్మించడంతో పాటు విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తున్నదని, మిషన్ భగీరథ నీరందిస్తున్నదని అన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలను రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పిందన్నారు. విదేశాలలో ఎస్.టి. విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి క్రింద 20 లక్షలు అందజేస్తున్నదని అన్నారు. జిల్లాలో 8 వసతి గృహాలు, 3 ఆశ్రమ పాఠశాలలు నిర్వహిస్తూ విద్యార్థులకు పుస్తకాలు,దుస్తులు, ఉపకార వేతనాలు అందజేస్తున్నామని అన్నారు. కులాంతర వివాహాలు చేసుకుంటున్న జంటలకు ప్రోత్సాహకాలు అందిస్తు న్నామని మంత్రి వివరించారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ట్రైకార్ ద్వారా వివిధ రంగాలలో యూనిట్ల స్థాపనకు 393 మంది గిరిజన లబ్ధిదారులను ఎంపిక చేసి 3 కోట్ల 87 లక్షల ఆర్థిక సహాయం అందించగా 333 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయని, టి-ప్రైడ్ క్రింద మరో రెండు యూనిట్లు మంజూరు ఇచ్చామని మంత్రి వెల్లడించారు. అలాగే పరిశ్రమల శాఖ ద్వారా ఎస్.టి. అభ్యర్థులు 65 పరిశ్రమల నెలకొల్పనకు కోటి 93 లక్షల పెట్టుబడి రాయితీ అందించామన్నారు. గిరి వికాస్ పధకం క్రింద 141 లక్షలు అందించామన్నారు. జిల్లాలో 20,571 గిరిజనులకు ఆహార భద్రత కార్డులు అందించామన్నారు. నరసాపు నియోజక వర్గంలోని 110 గిరిజన తాండాలలో 21 కోట్ల అవ్యయంతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చెపటంమని, రోడ్డు సౌకర్యం లేని గిరిజన గ్రామాలలో 5 కోట్ల 30 లక్షల వ్యయంతో రోడ్డు సౌకర్యం కల్పించామని మంత్రి తెలిపారు. 21,550 మంది ఎస్.టి. రైతులకు రైతు బంధు క్రింద 17 కోట్ల 15 లక్షలు అందించడంతో పాటు చనిపోయిన 328 ఎస్.టి. రైతు కుటుంబాలకు 16 కోట్ల 40 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని మంత్రి వివరించారు. మిషన్ భగీరథ క్రింద 17,497 నల్లా కనెక్షన్ ను ఇచ్చామని అన్నారు. ఇలా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ఎన్ని కార్యక్రమాలు అమలు పరుస్తున్నదని , హైదరాబాద్ లోని బంజారా హిల్స్ ఆదివాసీల కోసం సేవాలాల్ బంజారా భావం, కొమురం భీం ఆదివాస్ భవన్ లను నిర్మించిందని నేడు ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవం కానున్నాయని అన్నారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విషయమని మంత్రి అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. వారికి మంత్రి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషద్ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, శాసన మండలి సభ్య శేరి సుభాష్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.హరీష్, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జెడ్.పి . వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఆర్.డి.ఓ. సాయి రామ్, జిల్లా గిర్జన అభివృద్ధి అధికారి జెంలా నాయక్, డీఈఓ రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోరోజుకు అమరావతి రైతుల మహా పాదయాత్ర

అమరావతి, సెప్టెంబర్ 17: అమరావతి రైతుల మహా పాదయాత్ర ఆరో రోజు ప్రారంభమైంది. శనివారం ఉదయం ఐలవరం నుంచి మహాపాదయాత్ర మొదలైంది. రేపల్లె నియోజకవర్గంలోకి పాదయాత్ర అడుగుపెట్టింది. రైతులకు రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలంటూ సెప్టెంబర్ 12 నుంచి అమరావతి రైతులు మహా పాదయాత్ర-2ను ప్రారంభించారు. అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి వరకూ పాదయాత్రగా వెళ్లనున్నారు. రాజధానిలోని 29 గ్రామాల నుంచి రైతులు, మహిళలు, వివిధ వర్గాల వారు ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు. అలాగే రైతుల మహా పాదయాత్రకు రాజకీయ పక్షాలు మద్దతు తెలిపాయి.

ఈనెల 19, 20 తేదీలలో సిరిసిల్ల మినీ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక

మెదక్, సెప్టెంబర్ 17 : నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వాలీబాల్ అకాడమీ నందు ప్రవేశాలకు ఈనెల 19, 20 తేదీలలో సిరిసిల్ల మినీ స్టేడియంలో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 14 నుంచి 16 సంవత్సరాల లోపు బాలురు ఈ ఎంపికలలో పాల్గొనడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు;. బాలుర ఎత్తు 182 సెంటీమీటర్లు పైబడి 2006 సెప్టెంబర్ 1 నుండి 2008 సెప్టెంబర్ 1 మధ్య జన్మించి ఉండాలని అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువీకరణ, ఆధార్, విద్యార్హత ధ్రువపత్రాలు, పాస్ పోర్ట్ సైజు ఫోటోతో నేరుగా సిరిసిల్ల మినీ స్టేడియం లో ఈ నెల 19న ఉదయం 9:00 గంటలకు జరుగు వాలీబాల్ క్రీడాకారుల ఎంపికకు హాజరుకావాలని ఆయన సూచించారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులకు ఉచిత భోజనం, శిక్షణ, వసతి సదుపాయాలు కల్పిస్తారని నాగరాజ్ పేర్కొన్నారు.

అన్ని దిక్కులను చూడగల్గిన అమితమైన శక్తి విశ్వకర్మ

మెదక్, సెప్టెంబర్ 17 : నేటినిజం ప్రతినిధి):విశ్వకర్మ తనంతట తాను స్వయంభూ రూపమై అవతరించిన మహనీయుడని, అన్ని దిక్కులను చూడగల్గిన అమితమైన శక్తి కలవాడని జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ కొనియాడారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ నాలుగు యుగాలలో ఎన్నో పట్టణాలను నిర్మించాడని, సత్య యుగంలో దేవతలకోసం స్వర్గలోకం, త్రేతాయుగంలో శివుడి కోసం సువర్ణ లంకను, ద్వాపర యుగంలో ద్వారక నగరంను, కలియుగంలో హస్తినపురాన్ని నిర్మించాడని అన్నారు. సృష్టి తొలినాళ్ళనుంచి సుప్రసిద్ధులైన ఐదుగురు శిల్ప కళాకారులను సృష్టించిన మహనీయుడని అన్నారు. కమ్మరి, వడ్ల, కంచరి, కాష, అవుసుల సామాజిక వర్గానికి చెందిన వారు విశ్వకర్మకు జన్మించిన వారేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, అదనపు ఎస్పీ బాలస్వామి, బి.సి.అభివృద్ధి అధికారి కేశారం, ంఅఆ యం. నాగరాజు గౌడ్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు భువనేశ్వరి శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి కృపాచారి, కోశాధికారి కుబేరుడు, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

పండుగల వేళ స్పెషల్ బస్సులు.. సొంతూళ్లకు పోయేవారికి ముందస్తు రిజర్వేషన్!

హైదరాబాద్, సెప్టెంబర్ 17: తెలంగాణలో ఘనంగా జరిగే బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్? ఆర్టీసీ పెద్ద సంఖ్యలో బస్సులను పెంచింది. పండుగల నేపథ్యంలో ప్రయాణికులు గుడ్ న్యూస్ చెప్పింది ఆర్టీసీ. ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల 24వ తేదీ నుంచి వచ్చే నెల 7వ తేదీ దాకా ఈ దసరా స్పెషల్ బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని రంగారెడ్డి రీజయన్ నుంచి దాదాపు 3వేలకు పైగా ఆర్టీసీ బస్సులను దసరా స్పెషల్స్‌గా జిల్లాలకు నడిపించడానికి అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

హైదరాబాద్ సిటీలోని జేబీఎస్, సికింద్రాబాద్, మియాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్‌బీనగర్, కోఠి వంటి ప్రాంతాల నుంచి దసరా స్పెషల్ బస్సులు నడుపుతారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో సిటీ నుంచి సొంత ఊళ్లకు వెళ్లడం కోసం ముందుగానే రిజర్వేషన్లు చేసుకునే ప్రయత్నాలు ప్రజలు మొదలుపెడుతున్నారు.

ఐటీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

ఐటీ ఉద్యోగులు, కోకాపేట్ సెజ్ వైపు వెళ్లేవారికి టీఎస్ఆర్‌టీసీ తీపి కబురు తీసుకొచ్చింది. ఖూఖీఅ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ కొత్త బస్సుల వివరాలను ట్విట్టర్‌లో షేర్? చేశారు. బస్సులు కోఠి, నాంపల్లి, మాసబ్ ట్యాంక్, మెహిదీపట్నం, లంగర్ హౌజ్, టిప్పుఖాన్ బ్రిడ్జి, బండ్లగూడ, తారామతిపేట, నార్సింగి మీదుగా నడుస్తాయి. మొదటి బస్సు ఉదయం 6:00 గంటలకు దిల్‌సుఖ్‌నగర్ నుండి బయలుదేరుతుంది. చివరి బస్సు రాత్రి 8:40 గంటలకు డిపో నుండి బయలుదేరుతుంది.

ఇక.. సెప్టెంబర్ 10వ తేదీన కొత్త వాహనాలను ప్రవేశపెట్టిన ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ, దిల్‌సుఖ్‌నగర్-కోకాపేట్ మార్గంలో రద్దీని తగ్గించడానికి ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు నడుపుతోంది. మరిన్ని వివరాలకు 040-23450033/69440000 నంబర్లలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలకి సీఎం జగన్‌కి ఆహ్వానం

అమరావతి, సెప్టెంబర్ 17: విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శాసనసభలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం వైయస్ జగన్‌ను కలిశారు ఉపముఖ్యమంత్రి(దేవాదాయ, ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవాదాయశాఖ కమిషనర్ ఎం.హరి జవహర్‌లాల్, దుర్గగుడి ఈవో డి. భ్రమరాంబ, విజయవాడ తూర్పు నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త దేవినేని అవినాష్. సీఎం జగన్ కి వేద ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు వేదపండితులు. దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించాల్సిందిగా జగన్‌ను ఆహ్వానించారు.

పరిటాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విజయవాడ, సెప్టెంబర్ 17: ఆంధ్రప్రదేశ్‌లోని పరిటాలలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజాం పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన తొలి గ్రామంగా పరిటాల రికార్డులకెక్కింది. పూర్వపు కృష్ణా జిల్లాలో పరిటాల గ్రామం ఉన్నది. సెప్టెంబర్ 17 ను పురస్కరించుకుని శనివారం నిజాం పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన 75 సంవత్సరాల వేడుకలను ఘనంగా జరుపుకున్నది.

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న పరిటాల గ్రామం, భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో తన సార్వభౌమాధికారాన్ని మొదటిసారిగా ప్రకటించింది. హైదరాబాద్ నిజాం నవాబు పరిపాలించిన సమయంలో పరిటాల తాలూకాలో ఏడు గ్రామాలు ఉండేవని స్థానికులు గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంతంలో విలువైన వజ్రాలు ఉండేవి. అయితే, నిజాం ప్రతినిధులు ఇక్కడి అన్ని సంపదలను తీసుకువెళ్లారని అప్పటివారు తమ జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.

మహాత్మా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత మల్లికార్జునరావు నేతృత్వంలో 1947 నవంబర్ 12న పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. ఈ తిరుగుబాటు దాడులు కొనసాగుతుండగానే 1947 నవంబర్ 15 న మాదిరాజు దేవరాజ్ నాయకత్వంలో పరిటాల స్వతంత్ర గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ సమయంలో పరిటాల నుంచి జయప్రకాష్ నారాయణ్, ఎన్‌జీ రంగా, ప్రకాశం పంతులు, స్వామి రామానంద తీర్థ, కాకాని వెంకటరత్నం వంటి అనేకమంది జాతీయ నాయకులు ఉద్యమంలో పాల్గొన్నారు. చివరకు 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన ముగిసింది. తొలి గణతంత్ర ఆంధ్రప్రదేశ్ గురించి భావి తరాలకు అవగాహన కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పరిటాల గ్రామస్థులు కోరారు.

రాజధాని విషయంలో సుప్రీం స్టే అనుమానమే : ఎంపీ రఘురామ

అమరావతి, సెప్టెంబర్ 17: అమరావతి రాజధాని గురించి ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం అనుమానమేనని వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామరాజు అభిప్రాయపడ్డారు. ఆయన ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాజధానిపై చట్టాలు చేసే అధికారం అసెంబ్లీకి లేదని ఆరు నెలల క్రితం ఏపీ హైకోర్టు తీర్పును వెలువరించింది. దీనిపై శాసన వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని ఏపీ సర్కార్ ఇవాళ సుప్రీంను ఆశ్రయిం చింది. హైకోర్టు తీర్పుపై వెంటనే స్టే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం కోరింది.ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యను ఎంపీ స్వాగతించారు. ప్రభుత్వానికి మంచి సలహా ఇచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అయితే ఎన్‌డీ ఆర్‌ఏపై పార్లమెంట్ చేసిన చట్టాన్ని ఏపీ అసెంబ్లీలో దుర్వినియోగం చేశారని, రాజధానులను ఏర్పాటు చేసే అధికారం అసెంబ్లీకి లేదని స్పష్టం చేశారు. పార్లమెంట్ మాత్రమే చట్టాలు చేస్తుందని గుర్తించుకోవాలని, రాజధాని విషయంలో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వదని భావిస్తున్నానని అన్నారు.

ఏపీ సీఎం జగన్ అసెంబ్లీలో అప్పులపై తప్పుడు లెక్కలు చెబుతున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం మూడేళ్లలో లక్షా 25 వేల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. మూడేళ్ల నుంచి తమ ప్రభుత్వం ఆర్‌ఓసీ ఫైల్ చేయడం లేదని విమర్శించారు.

నాగుల్ మీరా నవీన్ కుమార్‌కి ఘనంగా సన్మానం

ఖమ్మం, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): టీఎన్జీవోస్ నగర నూతన అధ్యక్ష, కార్యదర్శులు గా ఎన్నికైన షేక్. నాగుల్ మీరా, కట్ట నవీన్ కుమార్ లను తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ. హకీమ్, దాసరి వేణుగోపాల్, ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న టీఎన్జీవోస్ కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్. అప్జల్ హసన్, జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్ ల అధ్యక్షతన శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు బి. రామారావు గౌడ్, పట్టణ అధ్యక్షులు లింగంపల్లి గంగన్న, గౌరవ అధ్యక్షులు జి. నాగరాజు, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, జానీ, సుధాకర్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ

- వీరోచిత పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- తెలంగాణలో 4 సార్లు జాతీయ జెండాను ఆవిష్కరించే ప్రత్యేకత ఉంది

- ఖమ్మంలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకలు

- ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు జాతీయ జెండా ను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): తెలంగాణలో రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్య పరిపాలనా దశకు పరివర్తన చెందిన రోజని, సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు.. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో అరవై ఎండ్లు స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పురస్కారించుకుని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు మంత్రి పువ్వాడ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనం ను స్వీకరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం దళిత బందు పథకం ద్వారా మంజూరైన యూనిట్స్ ను ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు.

వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఅర్ దార్శనిక పాలనలో విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి కల్పన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఇలా ఐటీ నుంచి అగ్రికల్చర్ వరకు అన్ని రంగాలలో యావత్ భారతావనికే తెలంగాణ ప్రభుత్వం దిక్సూచిగా నిలిచిందన్నారు.

అన్ని రంగాల్లో దార్శనికతతో ముందుకుపోతూ, అనతి కాలంలోనే ముఖ్యమంత్రి కేసీఅర్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, అంబేద్కర్ మహాశయుని పేరును రాష్ట్ర సెక్రటేరియట్ కు పెట్టడం ద్వారా మరోసారి దేశానికి తెలంగాణ చిత్తశుద్ధి నిరూపించుకుని ఆదర్శంగా నిలిచిందన్నారు.

స్వరాష్ట్రం సాకారంమై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేసీఆర్ అనతికాలంలోనే ఈ ప్రాంతం రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన సాగునీటి, కరెంటు సమస్యలను తీర్చారని వివరించారు.

స్వరాష్ట్రంలో తెలంగాణ పౌరులు తలెత్తుకొని సగర్వంగా జీవించేలా చేసిన, అనితర సాధ్యమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని మూడేండ్లలోనే పూర్తిచేసి తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దినా, కరువు కోరల్లో చిక్కుకున్న తెలంగాణను దేశపు ధాన్యాగారంగా మార్చినా అది కేసీఆర్ గారి నాయకత్వం వల్లనే సాధ్యమైందన్నారు.

రైతులకు పెట్టుబడి సహాయం అందించేందుకు ఉద్దేశించిన రైతుబంధు పథకం ద్వారా 2 లక్షల 15 వేల 673 మంది రైతులకు ఇప్పటి వరకూ వేయి 667 కోట్ల రూపాయల ఆర్థిక సహాయంగా అందజేశారని అన్నారు.

రైతుభీమా ద్వారా 2 వేల 777 మంది రైతు కుటుంబాలకు 138 కోట్ల 85 లక్షల బీమా పరిహారం చెల్లించామని, దేశంలోనే ఇలాంటి పథకం మరెక్కడా లేదన్నారు.

దేశంలోనే తొలిసారిగా ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేస్తున్న ఏకైక పెద్ద రాష్ట్రంగా తెలంగాణ ప్రత్యేకత చాటుకుంటుందన్నారు.

అభాగ్యులకు ఆసరాగా ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రస్తుతం 2 లక్షల 2 వేల 424 మంది వృద్ధులు, వితంతువులు వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు బీడీ కార్మికులు, వృద్ధ కళాకారులకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించిన ప్రభుత్వం పెన్షన్ దారులకు ప్రతినెల 42 కోట్ల 44 లక్షల రూపాయలను పెన్షన్ల కింద పంపిణీ చేయడం గర్వకారమన్నారు.

దేశ చరిత్రలోనే మొట్టమొదటసారిగా దళితుల అభ్యున్నతిని కాంక్షించి చేపట్టిన గొప్ప పథకం దళిత బంధు అని, ఖమ్మం జిల్లా చింతకాని మండలంకు పైలట్ ప్రాజెక్టు గా మొత్తం మండలంకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ఈ పథకంలో భాగంగా ప్రతీ నియోజకవర్గానికి 100 మంది చొప్పున మంజూరు చేయగా జిల్లాకు సంబంధించిన గ్రౌండింగ్ పనులు పూర్తి చేసుకున్నామని వివరించారు.

సంతృప్తస్థాయిలో దళితులందరికీ దళిత బంధు ప్రయోజనాన్ని ప్రభుత్వం అందజేస్తుందని, కూలీలుగా ఉన్న వారిని యజమానులుగా చేసిన ఘనత కేసీఅర్ దే అన్నారు.

ఇలాంటి అనేక సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ సంక్షేమానికి ట్రేడ్‌మార్క్ గా మారిందన్నారు.

సంక్షేమ పథకాలైన ఆసరా పెన్షన్లు, రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి ఉచిత కరెంటు, కల్యాణ లక్ష్మి, గురుకుల పాఠశాలలు, విదేశీవిద్య, వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా మారాయన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర బడ్జెట్లో 35శాతం నిధులను సంక్షేమానికే వెచ్చిస్తున్నా ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుత్వం అని అన్నారు.

నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, జిల్లా కేంద్ర ఆసుపత్రిని కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అధునాతన వైద్య పరికరాలను సమకూర్చి ఖరీదైన వైద్య చికిత్సలను అందిస్తున్నామన్నారు.

తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల సాక్షిగా జాతీయ సమైకృత సమగ్రతను చాటేలా యావత్ భారతావనికే తెలంగాణను దిక్సూచిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు.

తెలంగాణ సెక్రటేరియట్‌కు జాతి నిర్మాత, మహామేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని, తెలంగాణ ప్రజలందరికీ ఇది గర్వకారణమని అన్నారు.

దేశవ్యాప్తంగా మువ్వన్నెల జాతీయ జెండాను ఏడాదికి రెండుసార్లు మాత్రమే ఎగురవేస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం నాలుగుసార్లు ఇగురవేసే ఎగురవేసే సందర్భం ఉందని అన్నారు.

స్వాతంత్రం వచ్చిన 15 ఆగస్టు నాడు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26 జనవరిన జాతీయ జెండాలను దేశవ్యాప్తంగా ఎగురవేస్తారని కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ప్రతి ఏటా జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున, హైదరాబాద్ రాజ్యం భారత దేశంలో అంతర్భాగం అయిన సెప్టెంబర్ 17వ తేదీన జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవించుకున్నామన్నారు.

ఇదే రోజు రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్యంలోకి : ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, సెప్టెంబర్ 17: సీఎం కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది, 74 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారింది. రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందింది. అందుకే ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఇటీవలే భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా జరుపుకున్నామని, ప్రజలందరి గుండెల్లో దేశభక్తి భావన పెల్లుబికేలా 15 రోజులపాటు జరుపుకున్నామన్నారు. దానికి కొనసాగింపుగానే సీఎం కేసీఆర్ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలనూ తెలంగాణ జాతి స్ఫూర్తిని ప్రతిబింబించేలా మూడు రోజుల పాటు వైభవంగా జరపాలని నిర్ణయించారు. భారతదేశం ఈ రోజు కనిపిస్తున్న పరిపాలన స్వరూపంలో మునుపు లేదన్నారు. స్వాతంత్ర్యం పొందిన సమయంలో దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేది. బ్రిటీష్ వాళ్ళు ప్రత్యక్షంగా పరిపాలించిన బ్రిటీష్ ఇండియా ఒక భాగం. స్వదేశీ రాజుల పరిపాలనలో ఉన్న సంస్థానాలు రెండవ భాగం. గాంధీ నెలకొల్పిన సామరస్య విలువల వల్ల, జవహర్ లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం వల్ల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాదుకొల్పిన మతాతీత దేశభక్తి భావనల వల్ల, దేశానికి తొలి హోంమంత్రి అయిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ప్రదర్శించిన చాకచక్యం వల్ల సంస్థానాలు భారత దేశంలో కలిసి పోయి దేశం ఏకీకృతమైందన్నారు. నేడు చూస్తున్న భారతదేశం ఆవిష్కృతమైంది. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై నేటితో 74 సంవత్సరాలు నిండి 75 వ సంవత్సరంలోకి అడుగిడుతున్నాం. నిజమైన దేశభక్తి 75 ఏళ్ళ స్వతంత్ర భారతంలో తెలంగాణ 60 సంవత్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించింది. గౌరవ ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేతృత్వంలో 14 ఏళ్ల పోరాటం , అమరుల త్యాగ ఫలితం, 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చి నేడు స్వరాష్ట్రమై అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తూ, అనతికాలంలోనే దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా రూపుదాల్చిందన్నారు. సమైక్యాంధ్ర సంకెళ్ల నుండి విముక్తి పొందిన జూన్ 2వ తేదీన ప్రతీ ఏటా తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుం టున్నాం. అదే విధంగా భారత స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హరిత హోటల్స్ జీఎం. కే నాథన్, శాంతి, నర్సింహ్మారావు, రవీందర్ నాయక్, అంజిరెడ్డి, పట్టాభి, లక్ష్మరావు, ఓం ప్రకాష్, రాజేశ్వర్, మహేష్, రామకృష్ణ, హనుమంత్ రెడ్డి, శివ, సమ్మయ్య, రాజేష్, మహేష్, సుభాష్, సునంద, మధుర, ఊఆఅ'బ, ఖూఆఅ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్స్ ఆర్డర్స్-గుర్తింపు కార్డ్స్ పంపిణి

ఖమ్మం, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని16,18వ డివిజన్లలో మంజూరైన పెన్షన్ ఆర్డర్స్-గుర్తింపు కార్డ్స్ ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా లబ్దిదారులకు పంపిణీ చేశారు.

శనివారం కొత్తూరు లోని వెంకట సాయి ఫంక్షన్ హాల్ నందు అర్హులైన వారికి ఆయా పత్రాలు అందజేశారు.

మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, మందడపు లక్ష్మి మనోహర్, కమర్తపు మురళి, కురాకుల వలరాజ్, సుడా చైర్మన్ విజయ్, నాయకులు అంజి రెడ్డి, శ్రీనివాస్, రమాదేవి తదితరులు ఉన్నారు.

జాతీయ పతాకావిష్కణ గావించిన మంత్రి కొప్పుల

కరీంనగర్, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు జగిత్యాలలో అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గుగులోతు రవి, ఎస్పీ సింధు శర్మ, జిల్లా జడ్జి వేడుకలకు హాజరయ్యారు. అంతకు ముందు మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని వివరించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపారు. ఈ వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వారిని మంత్రితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర హోం మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి కేంద్ర హోం మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు మంచి ఆరోగ్యం మరియు దీర్ఘాయువు లభించాలని ప్రార్థిస్తున్నానని అమిత్ షా తెలిపారు. రతదేశమే తన మొదటి ప్రాధాన్యతగా భావించే ప్రధాని శ్రీ మోదీ.. పేదల సంక్షేమం కోసం కృషి చేయాలనే సంకల్పంతో అసాధ్యాలను సుసాధ్యం చేశారని వెల్లడించారు.

పేదల సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధి, జాతీయ భద్రత మరియు చారిత్రాత్మక సంస్కరణల కోసం ఏకకాలంలో నిరంతరాయంగా కృషి చేయడం ద్వారా భారతదేశాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్లాలనే తన సంకల్పాన్ని శ్రీ మోదీ నెరవేర్చారని కేంద్ర హోం, సహకార మంత్రి అన్నారు. ఆయన నాయకత్వంపై ప్రజల్లో ఉన్న అచంచల విశ్వాసం వల్లనే ఇది సాధ్యమైందని వివరించారు.

సురక్షితమైన, దృఢమైన మరియు స్వావలంబన కలిగిన నూతన భారతదేశాన్ని సృష్టించిన శ్రీ మోదీ జీవితం.. సేవ మరియు అంకితభావానికి ప్రతీక అని కూడా శ్రీ అమిత్ షా అన్నారు. స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటిసారిగా కోట్లాది మంది పేదలకు వారి హక్కులను కల్పించడం ద్వారా శ్రీ మోదీ వారిలో ఆశలు మరియు విశ్వాసాన్ని నింపారని.. ఈరోజు సమాజంలోని ప్రతి వర్గం శ్రీ మోదీకి అండగా నిలుస్తోందని చెప్పారు.

భారతీయ సంస్కృతిని ప్రోత్సహించడంతో పాటు దేశాన్ని అసలు మూలాలకు అనుసంధానించడం ద్వారా శ్రీ మోదీ ప్రతి అభివృద్ధి రంగంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని కేంద్ర హోం మరియు సహకార మంత్రి అన్నారు. శ్రీ మోదీ దార్శనికత మరియు నాయకత్వంలో నేటి నూతన భారతదేశం ప్రపంచ శక్తిగా అవతరించింది. అలాగే ప్రపంచం గౌరవించే గ్లోబల్ లీడర్‌గా ఆయన తన ముద్ర వేశారని శ్రీ అమిత్ షా తెలిపారు.

ఈటల రాజేందర్ ఇంటికి వెళ్లిన - కేంద్ర హోం మంత్రి అమిత్ షా

హైదరాబాద్, సెప్టెంబర్ 17: బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇంటికి వెళ్లారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. ఇటీవలే ఈటల రాజేందర్ తండ్రి మృతి చెందారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ శివార్లలోని శామీర్ పేటలో ఉన్న ఈటల ఇంటికి వెళ్లి అమిత్ షా పరామర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కూడా ఆయనతో పాటు ఉన్నారు. మరోవైపు హైదరాబాద్ లో తెలంగాణ విమోచన దినోత్సవాల్లో అమిత్ షా పాల్గొన్న సంగతి తెలిసిందే. అనంతరం బీజేపీ కీలక నేతలతో సమావేశమై మునుగోడు ఉప ఎన్నికపై చర్చించారు అమిత్ షా.

శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద.. 10 గేట్లు ఎత్తివేత..

అమరావతి, సెప్టెంబర్ 17: ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్ట్ 10 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 3,02,583 క్యూసెక్కులు నీరు వస్తుండగా దిగువకు 3,79,232 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు ప్రస్తుతం 884.30 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 211 టీఎంసీలుగా ఉందని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. శ్రీశైలం కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు.

లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులకు ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

అమరావతి, సెప్టెంబర్ 17: లోన్‌యాప్ నిర్వాహకుల ఒత్తిళ్లకు మరోకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నంద్యాల జిల్లాలో చోటు చేసుకుంది. వీరేంద్రనాథ్ అనే విద్యార్థి బెంగళూరులో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతడు తన అవసరాల కోసం యాప్ ద్వారా లోన్ తీసుకున్నాడు. లోన్ తిరిగి చెల్లించాలని ఒత్తిళ్లకు గురి చేయడంతో పాటు అసభ్యకర ఫొటోలు పంపడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు మృతుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీని ఎదుర్కొనేందుకే టీఆర్ఎస్ కు మద్దతు- తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, సెప్టెంబర్ 17: మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనేందుకే టీఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నామని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.

సంగారెడ్డి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మునుగోడులో బీజేపీ ఓటమే తమకు ముఖ్యమన్నారు. కేసీఆర్ జాతీయ పార్టీ పెడితే స్వాగతిస్తున్నామన్నారు. కేసీఆర్ విధానం వేరు.. సీపీఎం విధానం వేరన్నారు.

గిరిజన బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

- యావత్ గిరిజన జాతి తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు
- తెరాస జిల్లా నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): శనివారం హైదరాబాద్ లో ఆదివాసీ, బంజారా ఆత్మగౌరవ భవనాలను ముఖ్యమంత్రి కేసీఆర్ వారి అమృత హస్తాలతో ప్రారంభించడంతోపాటు గిరిజనులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అత్యంత ముఖ్యమైన సమస్య గిరిజన 10 శాతం రిజర్వేషన్ ను కల్పిస్తామని చెప్పడం. దళితబంధు లాగే గిరిజనబంధు కూడా ఇస్తామని ప్రకటించడం మరియు పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ప్రకటించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుడు, తెరాస ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ ముఖ్యమంత్రి కేసీఆర్ కి పాదాభివందనాలు తెలియజేశారు. గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని మరోసారి నిరూపిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ హామీను నెరవేర్చి గిరిజన బాంధవుడు అయ్యారని కొనియాడారు. ఈ గిరిజన రిజర్వేషన్ పెంపుతో గిరిజన కుటుంబాల్లో కేసీఆర్ వెలుగులు నింపారని ఈ సందర్భంగా వారికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ గిరిజన రిజర్వేషన్ పెంపు విషయంలో కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకులకు, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అక్కకు అభినందనలు తెలియజేశారు. రేపటినుండి వారం రోజుల వరకు ప్రతి తండాల్లో ప్రతి గూడాలల్లో కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేయాలని లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు.

మద్యం మత్తులో పొరుగింటి వృద్ధురాలిపై వ్యక్తి లైంగిక దాడి

జైపూర్, సెప్టెంబర్ 17: ఒక వ్యక్తి మద్యం మత్తులో పొరుగింటి వృద్ధురాలిపై లైంగిక దాడి చేశాడు. రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం సాయంత్రం 70 ఏళ్ల వృద్ధురాలు మంచంపై నిద్రిస్తున్నది. ఏనిమిదేళ్ల మనవడు కూడా ఆమె పక్కన పడుకొని ఉన్నాడు. ఆ సమయంలో ఆమె భర్త పశువులను మేపేందుకు బయటకు వెళ్లాడు. పశు గ్రాసం కత్తిరించడంలో కోడలు బిజీగా ఉన్నది.

ఇంతలో పొరుగున ఉండే 32 ఏళ్ల వ్యక్తి ఆ ఇంట్లోకి వచ్చాడు. మంచంపై పడుకున్న వృద్ధురాలిని బలవంతంగా వంటగదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు.

కాగా, ఇంటికి తిరిగి వచ్చిన భర్త, తన భార్యకు తీవ్ర రక్తస్రావం కావడాన్నిగమనించాడు. వెంటనే ఆమెను బండికూయ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు

. ఆ వృద్ధురాలి ప్రైవేట్ భాగంలో గాయాలున్నట్లు వైద్యులు గుర్తించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో జైపూర్‌లో పెద్ద ఆసుపత్రికి రిఫర్ చేశారు.

మరోవైపు ఆ వృద్ధురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పొరుగింటి వ్యక్తిపై రేప్ కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న అతడి కోసం వెతుకుతున్నారు. అయితే ఈ సంఘటన జరిగినప్పుడు ఆ వ్యక్తి మద్యం సేవించి ఉన్నాడని పొరుగున ఉన్న కొందరు తెలిపారు.

జగిత్యాలలో తెలంగాణ జాతీయ సమైక్యతా వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొప్పుల

జగిత్యాల, సెప్టెంబర్ 17: తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు జగిత్యాలలో అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గుగులోతు రవి, ఎస్పీ సింధు శర్మ, జిల్లా జడ్జి వేడుకలకు హాజరయ్యారు. అంతకు ముందు మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని వివరించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపారు. ఈ వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వారిని మంత్రితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

రక్తదాన అమృత మహోత్సవ్‌లో భాగంగా ఏర్పాటైన రక్షదాన శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ రక్తదానం చేసిన డాక్టర్ మాండవీయ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: మానవతా దృక్పథంతో సంప్రదాయాన్ని అనుసరించి సేవ సహయోగ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పిలుపు ఇచ్చారు. న్యూఢిల్లీ సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఏర్పాటైన మెగా రక్తదాన శిబిరాన్ని డాక్టర్ మాండవీయ ఈరోజు ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ మాండవీయ రక్తాన్ని దానం చేశారు. అనంతరం ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ మాండవీయ రక్త దానం అనేది మానవతా విలువలతో కూడిన గొప్ప పని అని అన్నారు. సంప్రదాయాన్ని అనుసరించి సేవ సహయోగ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. ప్రజలు చేసే రక్త దానం వల్ల దేశ రక్త అవసరాలు తీరుతాయని అన్నారు. రక్త దానం చేసేవారు సమాజంతో పాటు ప్రజలకు సేవ చేయగలుగుతారని డాక్టర్ మాండవీయ అన్నారు.

రక్త దానం ప్రాధాన్యత అవసరాన్ని వివరించిన డాక్టర్ మాండవీయ " ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పెద్ద వేడుకలలో ప్రధాన భాగంగా రక్తదాన్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. ప్రతిఫలం ఆశించకుండా తరచు రక్త దానం చేసే అంశంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అవసరాలకు సరిపడా సురక్షిత రక్తం లేదా దాని భాగాలు (మొత్తం రక్తం/ ప్యాక్ చేసిన ఎర్ర రక్త కణాలు/ప్లాస్మా/ప్లేట్‌లెట్‌లు) సరసమైన ధరలో అవసరమైన వారికి అందుబాటులో ఉండేలా చూసుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం.' అని డాక్టర్ మాండవీయ అన్నారు. '2021 గణాంకాల ప్రకారం భారతదేశ వార్షిక అవసరాలు దాదాపు 1.5 కోట్ల యూనిట్లు వరకు ఉంది . ప్రతి రెండు సెకన్లలో భారతదేశంలో ఒకరికి రక్తం అవసరమవుతుంది. జీవిత కాలంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి రక్తం అవసరమవుతుంది' అని డాక్టర్ మాండవీయ వివరించారు. "సాంకేతిక పురోగతి సాధించినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. 1 యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలు కాపాడుతుంది" అని డాక్టర్ మాండవీయ పేర్కొన్నారు.

రక్తదాన శిబిరంలో దాతలను డాక్టర్ మాండవీయ కలుసుకుని నిస్వార్థంగా రక్తదానం చేసిన వారిని అభినందించారు. రక్తదానం పై ఉన్న అపోహలు విడనాడాలని మంత్రి కోరారు. "ఒక వ్యక్తి శరీరంలో 5 – 6 లీటర్ల రక్తం ఉంటుంది. ప్రతి 90 రోజులకు (3 నెలలు) ఒకసారి రక్తం దానం చేయవచ్చు" అని డాక్టర్ మాండవ్య పేర్కొన్నారు. చాలా త్వరగా శరీరంలో రక్తం వృద్ధి చెందుతుందని, రక్త ప్లాస్మా పరిమాణం 24 – 48 గంటల్లో, ఎర్ర రక్త కణాలు సుమారు 3 వారాల్లో మరియు ప్లేట్‌లెట్స్ ఉ తెల్ల రక్త కణాలు నిమిషాల్లో వృద్ధి చెందుతాయని డాక్టర్ మాండవీయ వివరించారు.

దేశవ్యాప్తంగా జరుగుతున్న రక్త సేకరణ కార్యక్రమానికి ఇ–రక్త్ కోష్ పోర్టల్ ద్వారా సెంట్రలైజ్డ్ బ్లడ్ బ్యాంక్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సహకారం అందిస్తోంది. ఇది రక్తదాతల జాతీయ రిపోజిటరీ గా పనిచేస్తుంది. రక్త దాతల వివరాలు ఇ–రక్త్ కోష్ పోర్టల్ లో పొందుపరచడం జరుగుతుంది. అవసరమైనప్పుడు రక్త లభ్యతను ఇ–రక్త్ కోష్ పోర్టల్ వేగవంతం చేస్తుంది.

భారతదేశ ఆరోగ్య సంరక్షణకు సఫ్దర్‌జంగ్ హాస్పిటల్ చేసిన కృషిని వివరిస్తూ ముద్రించిన "ఫుట్‌ప్రింట్స్ ఆన్ ది సాండ్స్ ఆఫ్ టైమ్" పుస్తకాన్ని డాక్టర్ మాండవియా విడుదల చేశారు.

ఆర్టీసి ప్రజల ఆస్థి

- ఎన్ని ఇబ్బందులు వచ్చిన ప్రజా రవాణాను ఆపం
- పేదల రవాణా సౌకర్యం మరింత మెరుగు చేస్తా
- కల్లురు బస్ స్టాండు ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): పేదల రవాణా సౌకర్యం అయిన ఆర్టీసి సంస్థను కాపాడుకుని, ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

నత్తపల్లి నియోజకవర్గం కల్లూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రయాణికుల ప్రాంగణం (బస్ స్టేషన్) ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు.

ఉన్న బస్సులను కాపాడుకుంటూ పేద వాడి ప్రజా రవాణాను మరింత మెరుగు పర్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

సమ్మె సమయంలో రోజుకు దాదాపు 13కోట్ల రూపాయల ఆదాయం వచ్చే పరిస్థితుల నుండి రోజుకు 1.50 కోట్లకు పడిపోయినప్పటికీ ఉద్యోగులు, సంస్థను కాపాడుకున్నామని వివరించారు.

ఇది మరువకముందే కోవిడ్ మహమ్మారి వచ్చి పడింది. దానిని అధిగమించడానికి చాలా కష్టపడాల్సి వచ్చిందని, దాదాపు రెండు సంవత్సరాలు సంస్థ గడ్డుకాలం అనుభవించామని పేర్కొన్నారు.

ఇలాంటి అనేక వివత్కర పరిస్థితుల నుండి అనేక మార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడుతున్నారని, 6నెలలు మాత్రం బస్సులు పూర్తిగా డిపోకే పరిమితం కావడం సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు.

ఇంతటి కష్టాల్లో ఉన్నా కూడా కేసీఆర్ ఎక్కడ వెనకడుగు వేయలేదని, పైగా సంస్థను, ఉద్యోగులను ప్రోత్సహించి నిధులు వెచ్చించి ప్రజా రవాణా ను కాపాడుతున్నారన్నారు.

సంస్థ సంరక్షణకు బడ్జెట్ లో 15వందల కోట్లు కేటాయించి 49వేల మంది ఉద్యోగులను, సంస్థను కాపాడుతున్నారని వివరించారు.

అనేక విపత్కరమైన పరిస్థితులను ఎదుర్కొంటు కూడా కూడా ఉద్యోగులకు 44%శాతం ఫిట్మెంట్, ఐ.ఆర్ ఇచ్చి కాపాడుకున్నామన్నారు.

డీజిల్ రెట్లు విపరీతంగా పెరిగిపోయిందని, ఒక్క రోజుకు దాదాపు 6లక్షల లీటర్ల ప్రస్తుతం వినియోగిస్తున్నామని అన్నారు. ప్రతి లీటర్ అదనం రూ.40 పెట్టి కొంటున్నామన్నారు.

పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం రవాణా సంస్థను నాలుగు విభాగాలుగా విడదీసి ప్రైవేట్ పరం చేసే యోచనలో ఉందన్నారు.

మిగతా రాష్ట్రాల్లో ప్రజా రవాణా నిర్వహణ నుండి ప్రభుత్వం తప్పుకునే ఆలోచనలో ఉందని, దీనితో పాటు పలు రాష్ట్రాలు ఆర్టీసీని ప్రైవేటు పరం చేస్తుంటే తెలంగాణ ఆర్టీసి సంస్థ మాత్రం ప్రజల కోసం, ప్రజల రవాణా ను మెరుగు పర్చి వారికి సేవలు అందించాలనే దృక్పథంతో ఇంతటి భారాన్ని మొస్తున్నామని వివరించారు.

ఉన్న బస్సులను కాపాడుకుంటూ మరిన్ని బస్ లను కొనుగోలు చేయలని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఆర్టీసి ప్రజల అస్థి అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, స్థానిక ఎమ్మెల్యేల నిధులు కేటాయించాలని కోరామని, ఇప్పటికే విజ్ఞప్తి చేయడం జరిగిందని, అందులో భాగంగా సత్తుపల్లి ఎమ్మేల్యే సండ్ర వెంకట వీరయ్య, స్పందించి తన సీడీపీ నిధుల నుండి రూ.10 లక్షలు కేటాయించడం హర్షణీయం అన్నారు.

దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని, మన సమస్యలను సాధ్యమైనంత మేర పరిష్కరించకుంటే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఇవ్వగలమన్నారు. ప్రస్తుతం ప్రయాణికుల కంటే మాకు ఉచిత సర్వీలులైన బడి పిల్లలు, సీనియర్ సిటిజన్స్, సీజన్ టికెట్స్, జర్నలిస్ట్, రైతులు ఇలా వివిధ రకాల ఉచిత సేవలు ప్రయాణికులు ఉన్నారని అన్నారు.

ఆర్టీసీని ఆదరించాలని, సాధ్యమైనంత వరకు ఆర్టీసి బస్ లోనే ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల కోసమే ఆర్టీసి ఉందని గమనించాలని, ఇది ప్రజల అస్తి అని పేర్కొన్నారు..

అనంతరం బస్ స్టాండ్ నిర్మాణ పనుల్లో ముందుకొచ్చిన దాతలను శాలువాతో సత్కరించారు.

పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

ఖమ్మం, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. .

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ..

తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందన్నారు. ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయి. నేటి సందర్భంలో ఆ ఉజ్వల ఘట్టాలను, ఆనాటి యోధులు వెలకట్టలేని త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యతని అన్నారు.

చరిత్రలో 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందని, 74 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశం లో అంతర్భాగంగా మారి రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు. అందుకే ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా వజోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.

ఇటీవలనే భారత స్వాతంత్ర్య వజోత్సవాలను దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా ప్రజలందరి గుండెల్లో దేశభక్తి భావన పెల్లుబికేలా 15 రోజులపాటు జరుపుకున్నామన్నారు. దానికి కొనసాగింపుగానే జాతీయ సమైక్యతా వ్రతోత్సవాలను నిర్వహించుకుంటున్నారు.

ప్రజల మధ్య సమైక్యత. విభిన్న సంస్కృతుల మధ్య సమైక్యత. దేశం అనుసరిస్తున్న జీవననూత్రం భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి అని అన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సందేశాన్ని వివరించారు.

కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, అడిషనల్ కలెక్టర్ స్నేహలత, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా, మధు సుదన్, పాల్గొన్నారు.

ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో

ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ జిల్లా ప్రజలకు,

పోలీస్, హోంగార్డు మరియు మినిస్ట్రీయల్ స్టాఫ్ కు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ అవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సతీమణి మరియు స్కూల్ చైర్ పర్సన్ హృదయ్ మినన్, పోలీస్ కమిషనర్ తో కలసి జాతీయ జెండా ఆవిష్కరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో

అదేవిధంగా పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ శభరిష్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, పోలీస్ శిక్షణ కేంద్రాలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, జాతీయ

జెండా ఆవిష్కరించారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, ఏసీపీలు అంజనేయులు, రామోజీ రమేష్, రవి, ప్రసన్న కుమార్, వెంకట స్వామి, ఏవో అక్తరునీసాబేగం, సిఐలు అంజలి, సాంబరాజు, తుమ్మ గోపి, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, సాంబశివరావు, శ్రీశైలం, పాల్గొన్నారు.

ప్రపంచ పోరాటాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం..

నల్లగొండ, సెప్టెంబర్ 17: రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులు, స్వాతంత్ర్య సమరయోధులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జోహార్లు అర్పించారు. వారి త్యాగాలతోనే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని చెప్పారు. తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై 75 వసంతాలవుతున్న సందర్భంగా సమైక్యతా వజ్రోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల్లో భాగంగా నల్లగొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందన్నారు. చరిత్రలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు.

'దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారు. దేశ వ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండగా మెజారిటీ సంస్థానాలు భారత యూనియన్‌లో విలీనమయ్యాయి. హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుందని నాటి నిజాం ప్రకటించారు. సంస్థానంలో భూస్వాములు, జమీందార్లు, జాగీర్‌దార్లు, దేశ్‌ముఖ్‌లు ప్రజలను రకరకాలుగా వేదించారు. రైతులు కౌలు కింద చేతికి అందిన పంటలో అగ్రభాగం చెల్లించాల్సి వచ్చింది. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగింది. మరోవైపు ప్రైవేటు సైన్యం, రజాకార్ల దమనకాండ కొనసాగింది. దీంతో ప్రజలు నిజాం పాలకులకు ఎదురు తిరిగారు' అని మండలి చైర్మన్ తెలిపారు.

'నాడు జరిగిన ప్రజాపోరాటాల్లో అప్పటి నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించింది. జిల్లా నుంచి భీంరెడ్డి నర్సింహా రెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షమ్, ఆరుట్ల రామచంద్రరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, జిట్ట రామచంద్రరెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, సుశీల దేవి, సుద్దాల హనుమంతు వంటి ఎందరో త్యాగధనులు తెలంగాణలో స్వాతంత్రోద్యమాన్ని ప్రభావితం చేశారు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మొదటిసారి అసువులు బాసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రతరమైనది. ఇందులో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైనది.

బండి యాదగిరి రాసిన 'బండెనకబండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లో పోతావు కొడుకో.. నైజాం సర్కారోడా?' పాట సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసి రాచరిక ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి ప్రజల్లో చైతన్యం రగిలించింది. ప్రపంచ పోరాటాల చరిత్రలో తెలంగాణా సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు.

భూస్వామ్య జమీందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అప్పటి నల్లగొండ జిల్లాలోని గుండ్రాంపల్లి, కడవెండి, రావులపెంట, ఏనెమిదిగూడెంక ప్రాంతాలు ఉద్యమానికి కేంద్ర బిందువులుగా నిలిచాయి. అంతే కాకుండా వీటన్నింటికి పరాకాష్టగా 1948 ఆగస్టు 27న జరిగిన భైరాన్‌పల్లి ఘటన మరవరానిది. ఆ తరువాత 21 రోజులలోనే హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో చేరిందని గుత్తా సుఖేందర్ రెడ్డి వెల్లడించారు.

సెప్టెంబర్ 17కు చరిత్రలో ప్రత్యేక విశిష్టత: మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, సెప్టెంబర్ 17: భారతదేశ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఒక ప్రత్యేక విశిష్టత ఉన్నదని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. 74 ఏండ్ల క్రితం ఇదే రోజున భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారిందని, రాజరిక పాలన నుంచి ప్రజాస్వామ్యదశలోకి పరివర్తన చెందిందన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో భాగంగా వనపర్తిలోని ఐడీఓసీ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు.

ఆగస్టులో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా జరుపుకున్నామని చెప్పారు. ప్రజలందరి గుండెల్లో దేశభక్తి భావన పెల్లుబికేలా 15 రోజులపాటు వైభవంగా జరుపుకున్నామని తెలిపారు. ఇప్పుడు మూడు రోజులపాటు తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని వెల్లడించారు.

హాస్టల్ రూంలో ఐఐటీ గువహటి విద్యార్థి బలవన్మరణం

గువహటి , సెప్టెంబర్ 17: ఐఐటీ గువహటికి చెందిన విద్యార్థి శుక్రవారం రాత్రి తన హాస్టల్ రూంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేరళ రాష్ట్రానికి చెందిన విద్యార్థి బలవన్మరణానికి పాల్పడటం ఐఐటీ గువహటి క్యాంపస్‌లో కలకలం రేపింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఐఐటీ విద్యార్థి ఎందుకు ఇంత తీవ్ర నిర్ణయం తీసుకున్నాడనే వివరాలు ఇంకా వెల్లడికాలేదు.

ఈ ఘటనపై ప్రాథమిక దర్యాప్తు అనంతరం విద్యార్థి ఆత్మహత్యకు కారణం, అందుకు దారితీసిన పరిస్థితులపై వివరాలు తెలుస్తాయని ఎస్పీ హితేష్ సీహెచ్. రే తెలిపారు.

గిరిజన భవన్ ప్రారంభోత్సవానికి వెళుతున్న బస్సులను ప్రారంబించిన ఎంపిపి ఈదురు రాజేశ్వరి

మహబూబాబాద్, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలం నుండి హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో గిరిజన, ఆదివాసీ భవన ప్రారంభోత్సవానికి ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నాయకత్వంలో గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు బయలుదేరుతున్న బస్సులను పెద్దవంగర ఎంపిపి ఈదురు రాజేశ్వరి ప్రారంభించారు .

అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ 2ఎకరాల భూమిలో 50కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించి,ఈరోజు గిరిజన జాతికి అంకితం చేస్తున్నారని తెలిపారు.దీనితో గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యత సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులను పంపిణి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఖుర్షిద్, తహసీల్దార్ రమేష్ బాబు,ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, , ఎంపిటిసి బానోత్ రవీందర్, సర్పంచులు గుగులోత్ పటేల్ నాయక్, ధరవత్ రాజేందర్, ధరవత్ బీమా నాయక్, తెరాస నాయకులు బానోత్ గోపాల్, జాటోత్ హేమని, ధరవత్ దేవేందర్, జాటోత్ పుల్సింగ్, నునవత్ బాలు నాయక్, బానోత్ సోమన్న, మండల ఎస్టి సెల్ అధ్యక్ష కార్యదర్శిలు ధరవత్ రమేష్, ధరవత్ బాలు, డిటి గణేష్, ఆర్ఐ లష్కర్, ఇంచార్జి ఎంపిఓ జగదీశ్వర్ , టిఎలు యాకయ్య, సురేష్, సిసి సుధాకర్, సుజాత, పద్మమ్మ,నాయకులు ధరవత్ వెల్మా, నవీన్, హత్య నాయక్, జాటోత్ వెంకన్న, ధరవత్ బుజ్జమ్మ, జాటోత్ కిషన్, బానోత్ శ్రీనివాస్, జాటోత్ శ్రీనివాస్, జాటోత్ దాస్రు, అంగోత్ సీతారాం, భూక్యా దస్రు,యూత్ నాయకులు, మహిళాలు, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఈ నెల 20 నాటికి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

విశాఖపట్నం, సెప్టెంబర్ 17: ఈ నెల 20 వ తేదీ నాటికల్లా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఫలితంగా ఉత్తర కోస్తా ఆంధ్రాలోని ఐదు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉన్నదని అమరావతిలోని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండాలని అధికారులు సూచన జారీ చేశారు.

ఎగువ వాయుగుండం ఏర్పడుతుందని, ఆ తర్వాత 48 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని అమరావతిలోని సీనియర్ వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ కరుణసాగర్ తెలిపారు.దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, తూర్పు గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, అయితే, ఈ వర్షాల తీవ్రత మరో 24 గంటల్లో వెల్లడవుతుందని డాక్టర్ కరుణసాగర్ తెలిపారు.

ఇలాఉండగా, ప్రైవేట్ వెబ్‌సైట్ స్కైమెట్ నివేదిక ప్రకారం, దక్షిణ ప్రాంతాల్లో ఎక్కువ వాన కురిసే అవకాశం లేదు. ఇంటీరియర్ కర్ణాటక, నార్త్ ఇంటీరియర్ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాయలసీమ, తమిళనాడు, తెలంగాణ, కేరళలో రానున్న రోజుల్లో అతి తక్కువ వర్షాలు కురుస్తాయి. వర్షపాతం స్వల్పంగానే ఉంటుంది. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో వర్షాలు కొంత పెరుగవచ్చు. రాబోయే కొద్ది రోజుల్లో దక్షిణ భారతదేశంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయని నివేదిక పేర్కొంది.

తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రాహుల్ గాంధీ..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అధినేత, ఎంపీ రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇవ్వాల (శనివారం) ఓ ట్వీట్ చేశారు. తన సందేశాన్ని రాహుల్ గాంధీ తెలుగులోనే విడుదల చేయడం గమనార్హం. కాగా, రాహుల్ గాంధీ సందేశాన్ని మాజీ మంత్రి కొండా సురేఖ షేర్ చేశారు.

తెలంగాణ ప్రజలకు పంపిన సందేశంలో పోరాట స్ఫూర్తిని అట్లనే కొనసాగించాలని పిలుపునిచ్చారు రాహుల్ గాంధీ. భూమి కోసం, భుక్తి కోసం, బానిస సంకెళ్ల విముక్తి కోసం? తెలంగాణ రైతాంగ పోరాటంతో మొదలుపెట్టి.. భారత సైన్యం సహాయంతో సాధించి.. త్రివర్ణ పతాకాన్ని తెలంగాణ ప్రజలు ముద్దాడిన దినం.. అదే స్ఫూర్తిని ఎప్పటికీ కొనసాగించాలని ఆశిస్తూ.. తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అంటూ రాహుల్ తన సందేశంలో పేర్కొన్నారు.

కాగా, నిన్న రాత్రి రాహుల్ గాంధీ తన పాదయాత్ర (భారత్ జోడో)లో భాగంగా కేరళ రాష్ట్రం, కొల్లాంలోని కరునాగపల్లి సమీపంలో మాతా అమృతానందమయిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాతా అమృతానందమయి తన ఆశీస్సులు అందించారు. దీనిపై రాహుల్? సంతోషం వ్యక్తం చేశారు. అమ్మను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద.. 10 గేట్లు ఎత్తివేత..

అమరావతి, సెప్టెంబర్ 17: ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్ట్ 10 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 3,02,583 క్యూసెక్కులు నీరు వస్తుండగా దిగువకు 3,79,232 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు ప్రస్తుతం 884.30 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 211 టీఎంసీలుగా ఉందని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. శ్రీశైలం కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు.

తిరుమలలో విపత్తుల నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక

తిరుపతి, సెప్టెంబర్ 17: తిరుమలలో విపత్తుల నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారులను టీటీడీ కార్యనిర్వహణాధికారి ఏవీ ధర్మారెడ్డి కోరారు. తిరుమలకు నిత్యం 80 వేలకు పైగా భక్తులు వస్తుండటంతో రద్దీని క్రమబద్ధీకరించడంతోపాటు తొక్కిసలాట, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో తిరుపతి జిల్లా, టీటీడీకి సంబంధించిన విపత్తుల నివారణ అనే అంశంపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో న్యూఢిల్లీకి చెందిన ఎన్‌డీఎంఏ జాయింట్ సెక్రెటరీ కునాల్ సత్యర్థి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో టీటీడీ ఈఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి పరంగా ఎదురయ్యే సవాళ్లను సాధ్యమైనంత వరకు ఎదుర్కోవడానికి ప్రణాళికలు రూపొందించడం అవసరమని తెలిపారు. తిరుమలలో 7,500 వసతి గదులతోపాటు అనేక వాణిజ్య సముదాయాలు ఉన్నాయని, ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను రూపొందించాలన్నారు. అలాగే, శ్రీవారి లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి గ్యాస్ వినియోగించే చోట ప్రమాదాలను అరికట్టేందుకు చేపట్టవలసిన చర్యలు తెలపాలన్నారు. అకస్మాత్తుగా సంభవించే భారీ వర్షాలు, పిడుగుల వలన కొండ చరియలు విరిగిపడటం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నదన్నారు. వేసవిలో శేషాచల అడవుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలు, వడగాలుల గురించి వివరించి.. ఇందుకు సంబంధించిన ఇబ్బందులను అధిగమించడానికి ఎన్‌డీఎంఏ ఆధ్వర్యంలో ఎస్ఓపీ ఏర్పాటు చేయాలని కోరారు.

ఎస్‌డీఎంఏ జాయింట్ సెక్రెటరీ కునాల్ సత్యర్థి సానుకూలంగా స్పందించి టీటీడీకి సంబంధించిన అంశాలపై నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రంగంలో నిపుణులైన వారితో ఒక కమిటీ ఏర్పాటు చేసి తిరుమలకు పంపుతామని హామీ ఇచ్చారు. దీనిపై త్వరలో ఒక వర్క్ షాప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సిబ్బందికి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేఈఓలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్, నీఈ నాగేశ్వరరావు, తిరుమల అదనపు ఎస్‌పీ మునిరామయ్య, ఏపీఎస్‌డీఎంఏ అధికారులు నాగరాజు, శేఖర్ చతుర్వేది, తిరుపతి డీఆర్వో శ్రీనివాసరావు, తుడా సెక్రటరి శ్రీమతి లక్ష్మి, ప్రాంతీయ వాతావరణ అధికారి బాలచంద్ర, ఐఐటీ నిపుణులు శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో కళారూపాల కనువిందు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవ వాహనసేవల్లో అపురూపమైన కళారూపాల ప్రదర్శనకు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది. టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఈ కళారూపాలు భక్తులకు కనువిందు చేయనున్నాయి. ఉత్తరాదితో పాటు దక్షిణాదికి చెందిన 7 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం నుంచి కళాకారులు వాహనసేవల్లో పాల్గొనన న్నారు. వాహనసేవల సమయంలో వాటి విశిష్టతను తెలియజేసేందుకు ప్రముఖ పండితులు వ్యాఖ్యానం చేస్తారు.టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, భక్తి సంగీత కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరితో పాటు మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి వివిధ కళారూపాలు ప్రదర్శించేందుకు కళాకారులు విచ్చేయనున్నారు. ఆయా రాష్ట్రాల కళాకారులు స్థానిక జానపద కళారూపాలను ప్రదర్శిస్తారు.

నాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది: గొంగిడి సునీత

భువనగిరి, సెప్టెంబర్ 17: ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. ఈ స్వేచ్ఛ, స్వతంత్రం మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారని తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలలో భాగంగా భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆమె జాతీయ పతాకాని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 చాలా కీలకమైన రోజన్నారు. నేటితో ఈ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై 74 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నదని వెల్లడించారు.

1947, ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య సంబురాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్రానికై పోరాడుతూనే ఉన్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండగా మెజారిటీ సంస్థానాలు భారత దేశంలో విలీనమయ్యాయని, జునాఘడ్, కశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు మాత్రమే స్వతంత్రంగా ఉన్నాయని గుర్తుచేశారు. హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుంది నాటి నిజాం ప్రకటించారని చెప్పారు. కానీ సంస్థానంలో ప్రజలకు కనీస మానవ హక్కులు లేవని, భూస్వాములు, జమీందార్లు, జాగీర్‌దార్లు, దేశ్‌ముఖ్‌లు ప్రజలను పీడించారని, ప్రైవేటు సైన్యం రజాకార్లు దమనకాండ కొనసాగిందన్నారు. రైతులు కౌలు కింద చేతికి అందిన పంటలో అగ్ర భాగం చెల్లించాల్సి వచ్చింది. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాష పై అణచివేత కొనసాగిందని వెల్లడించారు.

కనీస హక్కులు కోసం, దోపిడీ, దౌర్జన్యాలు ఎదిరించిన ప్రజలపై దాడులు, అత్యాచారాలు, దారుణాలు ఎక్కువ కావడంతో ప్రజలు ఎదురు తిరిగారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తమకు స్వాతంత్ర్యం లేకపోవడాన్ని హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. అప్పటికే రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఆత్మరక్షణ కోసమైన ఆయుధం అందుకోక తప్పదని ఆడ, మగ తేడా లేకుండా అన్నివర్గాల ప్రజలంతా సాయుధ పోరాటానికి సిద్ధమయ్యారు. పలుగు, పార, కారం, రోకలి, పరిసెల, బరిసేలు ఆయుధాలుగా మారాయి. ఈ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణాలు కోల్పోయినా మడమతిప్పకుండా తెగువ చూపించారని తెలిపారు.

నాటి పోరాటంలో తెలంగాణ మహిళలు కీలకపాత్ర పోషించడం విశేషమని చెప్పారు. ఆరుట్ల కమలాదేవి, చాకలి ఐలమ్మ, మల్లన్నస్వరాజ్యం లాంటి వారు సాయుధ పోరాటంలో తుపాకి చేతబట్టి పోరాటం చేశారు. నల్లగొండ జిల్లా ఈ పోరాటంలో కీలకపాత్ర పోషించిందని తెలిపారు. నిరంకుశత్వానికి, రజాకార్ల కిరాతక చర్యలకు ఎదురొడ్డిన ప్రాంతం చిట్యాల మండలం గుండ్రాంపల్లి, నూర్యాపేట మండలంలోని బాలెంల, ఇక వేములపల్లి మండలంలోని రావులపెంట కేంద్రంగా సాయుధ రైతాంగ పోరాటం సాగింది. నేటి తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ ఇచ్చింది ఆనాటి తరమేనని చెప్పారు. ఇదే ఉద్యమ స్ఫూర్తితో మరింత అభివృద్ధివైపు అడుగులు వేద్దామని సూచించారు.

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం-జాతీయ జెండావిష్కరణ..

మహబూబాబాద్, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ విమోచన కోసం అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ లు సంయుక్తంగా మాట్లాడుతూ నిజాం నవాబు నిరంకుశ పాలన లో సరకం చూసిన తెలంగాణ ప్రజలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేక చొరవ చూపి నిజాం నవాబు మెడలు వంచి 1948,సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజలకు విముక్తి ప్రసాదించాడని ,ఆ రోజు తెలంగాణ తో పాటు హైదరాబాద్ సంస్థానంలో ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర లోని కొన్ని ప్రాంతాల్లో స్వాతంత్ర్యం సిద్ధించింది అని తెలిపారు. అప్పటి నుంచి

హైదరాబాద్ సంస్థానం లో ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అధికారికంగా ఉత్సవాలను నిర్వహిస్తున్న, తెలంగాణ ప్రాంతంలో మాత్రం జరుపలేదని, విమోచన ఉత్సవాలను అధికారికంగా జరుపాలని బీజేపీ అనేక సంవత్సరాలుగా ఉద్యమిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచిందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు అధికారికంగా ఉత్సవాలను జరుపాలని నిర్ణయం తీసుకున్నారు అని తెలిపారు.దీనితో దిగి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఉత్సవాలను అధికారికంగా జరుపాలని ప్రకటించింది కానీ తెలంగాణ విమోచన పోరాట చరిత్రను అవమానపరిచేలా జాతీయ సమైక్యత దినం అంటూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని, ఇది ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవం అని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఈ రోజు హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో భారీ ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నిజాం మెడలు వంచి సెప్టెంబర్ 17 న అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ పటేల్ తెలంగాణ విముక్తి ప్రసాదిస్తే ఆయన వారసుడిగా నేడు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ లో అధికారికంగా ఉత్సవాల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని తెలిపారు.కేసిఆర్ ఎనిమిది ఏళ్ళ పాలనలో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపకుండా అవమానించారని కేవలం ఎంఐఎం ఒత్తిడికి తలొగ్గి ఈ ఉత్సవాలను అధికారికంగా జరుపకుండా మోసం చేశారని, కేసిఆర్ భేషరుతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన వీరుల, త్యాగధనుల పోరాట చరిత్ర ను నేటి తరానికి అందించేలా పాఠ్య పుస్తకాలలో పోరాట చరిత్ర ను పాఠ్యాంశాలుగా చేర్చాలని డిమాండ్ చేశారు.ఆనాటి చరిత్రకు సాక్షీభూతంగా నిలిచిన స్థలాలను,ప్రాంతాలను స్ఫూర్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజెపి రాష్ట్ర జిల్లా నాయకులు పరుపాటి రాం మోహన్ రెడ్డి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, బొచ్చు సురేష్, కస్తూరి పులేందర్, అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, అన్నం మధుసూదన్ రెడ్డి, గుడిమళ్ళ వెంకటేశ్వర్లు, గడ్డల శేఖర్,నడిగడ్డ ఉపేందర్,మూల శేఖర్, జలగం రవి, వినయ్ కుమార్ శర్మ,కాగు నవీన్,నడిగడ్డ సందీప్,నూకల నవీన్,శివసాయి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ కోనాయిపల్లి తెలంగాణ జాతీయ సమైక్యతవజ్రోత్సవాలు వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల వేడుకలను ప్రధానోపాధ్యాయుడు బుర్ర నదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ముందుగాజాతీయ జెండాను ఎగురవేశారు అనంతరం .ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా గడ్డం మిది లావణ్య శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ శివరాత్రి స్వప్న, అంజయ్య, ఉపాధ్యాయ బృందం అరుణ, శ్రీనివాస్, బాబు, అరవింద, హన్మండ్లు, పరశురాములు, రమ .తదితరులు పాల్గొన్నారు .

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 17: రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి పథకాలను అమలు చేస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెప్పారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం జడ్చర్లలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు నుంచి బాదేపల్లి జెడ్పీ హైస్కూల్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ఎంపీ, ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాదేపల్లి హైస్కూ ల్ మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. రాష్ట్రంలోని వివి ధ రంగాలను అభివృద్ధి చేయడంతోపాటు పేద విద్యార్థుల చదువుకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, కుల, మతరహిత సమాజ నిర్మాణమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు వంటి సంక్షేమ పథకాలతోపాటు ప్రా జెక్టులు, రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు పేదలకు అండగా ని లుస్తున్నాయన్నారు.

పేద విద్యార్థులు ఉన్న త ప్రమాణాలతో చదువుకునేలా గురుకులాలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం గొప్ప నిర్ణయమని, ఇందుకు జడ్చర్ల నియోజకవర్గ ప్రజల తరఫున ము ఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మాణం చేసిన ట్లు చెప్పారు. రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో కీలకపాత్ర పోషించాల్సిన అవస రం ఉందని తెలిపారు. కాగా, తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల్లో భాగం గా నిర్వహించిన భారీ ర్యాలీలో దాదాపు 15వేల మంది పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఆగీర్ కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు జ్యూస్ బాటిళ్లను అందజేశారు. అదేవిధంగా ర్యాలీలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ భోజ న వసతి ఏర్పాటు చేశారు. పట్టణంలో ట్రా ఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా సీఐలు రమేశ్‌బాబు, జములప్ప ఆధ్వర్యంలో పోలీ సు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, జెడ్పీ సీఈవో జ్యోతి, మున్సిపల్ చై ర్‌పర్సన్ లక్ష్మి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్ ధానకార్యదర్శి ప్రణీల్‌చందర్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంఈవో మంజులాదేవి, కమిషనర్ మహమూద్‌షేక్ పాల్గొన్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 17: : గ్రూప్ 3, 4కు ప్రిపేరవుతున్న అభ్యర్థులు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బీసీ స్టడీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమాని కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం జిల్లాకు 748 ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన జోనల్ విధానంతో ఇతర జిల్లాల వారికి కా కుండా సొంత జిల్లాల వారికే ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందన్నారు. నిరుపేద విద్యార్థులు పట్టణాలకు వెళ్లి అధిక డబ్బులు వెచ్చించి శిక్షణను తీసుకోలేరని గమనించి ప్రభుత్వం జిల్లాకేంద్రాల్లో స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసిందని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారు. విద్యార్థు లు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. స్టడీ సెంటర్‌కు వ చ్చే విద్యార్థులకు అల్పాహారం అందించడంతోపాటు ఉచితంగా మెటీరియ ల్ అందిచనున్నట్లు ఆయన చెప్పారు. స్టడీ సెంటర్‌కు వచ్చే విద్యార్థులకు క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చే స్తామన్నారు.

కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ గత ఏప్రిల్‌లో ఎస్సీ, ఎస్టీ స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణను అం దించారని, శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. దేశంలోనే ఎక్క డా లేని విధంగా రాష్ట్రంలో జోనల్ విధానం తెలంగాణలో ఉందన్నారు. జోనల్ విధానం వల్ల స్థానికంగా ఉన్న యువతకే ఉద్యోగాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి కృష్ణమాచారి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రంగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, స్టడీ సెంటర్ ఇన్‌చార్జి నారాయణగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

చీపురు పట్టి రైల్వే స్టేషన్‌లో ఊడ్చిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఇవాళ స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఆయన ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్‌లో చ

ఎం ఎల్ ఏ రమేష్ బాబు కృషితో మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్యాకేజీ కొరకు నిధులు విడుదల

-మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే రమేశ్ కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): శనివారం సిరిసిల్ల లో మంత్రి కె టి ఆర్ తో ఎం ఎల్ ఏ చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ నియోజకవర్గ సమస్య లతో పాటు మిడ్ మానేరు సమస్యల ను మంత్రితో చర్చించడం జరిగింది. దీనికి మంత్రి స్పందించి వేములవాడ పట్టణానికి 14 కోట్లు అలాగే మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్యాకేజి కొరకు 45 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది.కృషి చేసిన మంత్రి కేటీఆర్ ,ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబుకి జడ్పీటీసీ మ్యాకల రవి , ఎంఎంపీ బూర వజ్రమ్మ బాబు,వైస్ ఎంపీపీ ఆర్సిరావు ,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఊరిడి రాంరెడ్డి ,తెరాస అర్బన్ మండల అధ్యక్షుడు ఉరిడి ప్రవీణ్ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, ప్రజాప్రతి నిధులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రతిభ చాటిన అల్ఫోర్స్ విద్యార్థిని

-అభినందించిన సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చెందినటువంటి విద్యార్థిని దేశ రాజధాని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ పథకంలో ఉత్తమంగాప్రకటించినటువంటి మొదటి 60 ప్రాజెక్టులలో స్థానం కైవసం చేసుకోవడం పట్ల మరియు దిగ్గజాల చేతుల మీదుగా సన్మానం పొందిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా కార్పొరేట్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశనుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని మరియు సైన్స్ లో నిర్వహింపబడే వివిధ పోటీ పరీక్షలలో భాధ్యాతయుతంగా పోటీపడడమే కాకుండా అందులో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని చెప్పారు . నేడు చాలా మంది విద్యార్థులకు అవగాహన లేకపోవడం వలన ఎన్నో కార్యక్రమాలకు దూరమవుతున్నారని విచారం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి జాతీయ స్థాయి పోటీలలో విశిష్టంగా పాల్గొని మార్గదర్శకమైన ఫలితాలను సాధించాలని వారు సూచించారు . అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో పాల్గొనడానికి చాలా ప్రోత్సహం అందించడం జరుగుతుందని ఇందులో భాగంగానే నేడు ఢిల్లీలో ప్రముఖుల సమక్షంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చెందినటువంటి యం . పూజా శ్రీ 9 వ తరగతి రూపొందించినటువంట యాక్సిల్ వీల్ కెమెరా నమూనా జాతీయ స్థాయిలో స్థానం పొందినదని కేంద్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ చేతుల మీదుగా సన్మానం పొందినదని తెలిపారు . రక్షణ పథకంలో భాగంగా వాహనానం యాక్సిలు కెమరా భిగించడం వలన పలు ప్రమాధాలను నివారించవచ్చునని మరియు సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చునని చెప్పారు . ప్రమాదాలు జరగడం ద్వారా ఎన్నో నష్టాలు చోటుచేసుకుంటున్నాయని మరి వాటిని నివారించడానికి పలు విధానాలను కనుగొనవల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలుపుతూ జాతీయ స్థాయిలో ప్రకటించబడిన 60 నమూనాలలో ఈ నమూనా ఒకటని హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినికి త్వరలో రాష్ట్రపతి భవనంలో నిర్వహింపబడే ఇన్వేషన్ కార్యక్రమానికి ఆహ్వానం అందుకోవడం చాలా గొప్ప విషయమని వారు అభిప్రాయపడ్డారు . జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా రాణించిన విద్యార్థినికి పలువురు అభినందనలు తెలియజేశారు . మరియు భవిష్యత్తులో నిర్వహింపబోయే మరిన్ని పోటీల్లో విజయమే లక్ష్యంగా సునాయాసంగా గెలవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ , గైడ్ టీచర్ , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

ఎనెర్జియన్ గ్రూవ్‌హోను ప్రవేశపెట్టిన క్రాంప్టన్ కరెంటు బిల్లుపై 60% దాకా ఆదా

హైదరాబాద్, సెప్టెంబర్ 17: క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ తన తాజా శక్తి సామర్థ్యపూరిత సీలింగ్ ఫ్యాన్ శ్రేణి ఎనెర్జియన్ గ్రూవ్ ను ప్రవేశపెట్టింది. శక్తి సామర్థ్యంలో అత్యంత అనుభవం కలిగిన బ్రాండ్లలో ఒకటి అని సచిన్ పర్టియల్ పేర్కొన్నారు. , నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డును వరుసగా 6 సార్లు గెలిచిన క్రాంప్టన్ సంపూర్ణ మన్నిక, నాణ్యత హామీతో 80 ఏళ్లకు పైగా చరిత్రను కలిగిఉందని ఆయన అన్నారు. . దీని సరికొత్త 5 స్టార్ రేటెడ్ ఫ్యాన్ యాక్టివ్ బీఎల్డీసీ మోటార్ తో శక్తివంతమైంది. 220 సిఎంఎం గాలిని అందించేందుకు వాగ్దానం చేస్తుంది. 70చి కు బదులుగా 28చి విద్యుత్ ను మాత్రమే ఉపయోగిస్తుందని తెలిపారు. తద్వారా 60% ఆదాతో, ప్రామాణిక ఇండక్షన్ ఫ్యాన్ తో పోలిస్తే కరెంట్ బిల్లుపై (నాలుగు ఫ్యాన్లకు కలిపి) ఏటా రూ.7000 దాకా ఆదాను అందిస్తుంది. మీ ఫ్యాన్ వేగం, గాలి ప్రవాహంతో రాజీ పడకుండానే, క్రాంప్టన్ ఎనర్జియన్ అందమైన డిజైన్లలో కూడా లభ్యమవుతుంది. రిమోట్ కంట్రోల్, యాంటీ డస్ట్ టెక్నాలజీ కలిగి ఉందని సచిన్ అన్నారు. నేడు వినియోగదారులు తమ ఇళ్లలో గణనీయ మార్పులు తీసుకురాగల వాటి కోసం, అదే సమయంలో పర్యా వరణానికి స్నేహపూర్వకంగా ఉండే సుస్థిరదాయక, సామాజిక స్పృహ కలిగిన ఎంపికల కోసం చూస్తున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో వారు తమ పర్యావరణ స్నేహపూర్వక ఉపకరణాల విషయానికి వస్తే నిరాశను ఎదుర్కోవాల్సి వస్తోంది. మరీ ముఖ్యంగా శక్తిసామర్థ్యపూర్వక సీలింగ్ ఫ్యాన్ల విషయానికి వస్తే, గాలి తక్కువగా రావడం, సౌలభ్యం లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొన్నారు. దీన్ని గుర్తించిన క్రాంప్టన్ శక్తి సామర్థ్య పూరిత వినూత్నతలను నూతన శిఖరాలకు తీసుకెళ్లింది. సంచలనాత్మక రీతిలో సరికొత్త యాక్టివ్ బీఎల్డీసీ శ్రేణికి చెందిన ఫ్యాన్లు ? ఎనర్జియన్ గ్రూవ్ ను ప్రవేశపెట్టింది. ఇవి శక్తి వినియోగాన్ని తగ్గించడమే గాకుండా గాలి సౌలభ్యం, బ్రీజ్, డెలివరీలపై రాజీపడకుండానే ఫుల్ స్పీడ్ ఆదాలను గరిష్ఠం చేసేందుకు వీలు కల్పిస్తాయి. యాక్టివ్ ? బీఎల్డీసీ మోటార్ టెక్నాలజీతో శక్తివంతం ?హై ఫుల్ స్పీడ్ ఆదాలకు కారణం ఇదే ఎనర్జీ గ్రూవ్ 28చి శక్తిని మాత్రమే వినియోగిస్తుంది. ప్రామాణిక ఇండక్షన్ ఫ్యాన్ తో పోలిస్తే కరెంట్ బిల్లుపై ఏటా రూ.7000 దాకా ఆదాను అందించడంలో మీకు తోడ్పడుతుంది. వ గా న్కె ట్లో లభ్యమయ్యే రిమోట్ కంట్రోల్డ్ ఫ్యాన్లు చాలా వరకు ఐఆర్ టెక్నాలజీతో ఉంటాయి. దాంతో మీరు వాటిని ఫ్యాన్ దిశగా చూపిస్తూ ఆపరేట్ చేయాలి. మధ్యలో ఏదైనా అడ్డుగా ఉంటే అవి పని చేయవు. క్రాంప్టన్ ఎనర్జియన్ గ్రూవ్ అదనపు సౌలభ్యం కోసం ఆర్ఎఫ్ టెక్నాలజీని వినియోగిస్తుంది. దాంతో మీరు దాన్ని ఫ్యాన్ దిశగా చూపించకుండానే ఆపరేట్ చేయవచ్చు. తద్వారా నిర్వహణను సులభతరం చేస్తుంది. స్లీప్ టైమర్, స్పీడ్ కంట్రోల్, మల్టీ పెయింటింగ్, ఇంటెలిజెంట్ మెమరీలతో ఈ ఫీచర్లు ఫ్యాన్ సులభ నిర్వహణను మరింత సౌకర్యవంతం చేస్తాయి. సామర్థ్యపూర్వక గృహోపకరణాల వినూత్నతలపై క్రాంప్టన్ నిరంతర ప్రయత్నాలపై క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ (అప్లియెన్స్ బిజినెస్) శ్రీ సచిన్ ఫర్టియాల్ మాట్లాడుతూ, "ప్రతీ ఇంటికీ సౌలభ్యాన్ని, సౌకర్యాన్ని అందించడమే క్రాంప్టన్ నిరంతర లక్ష్యం. అది వినియోగదారులు తమ జీవనశైలిపై రాజీ పడాల్సిన అవసరం లేకుండా చేస్తుంది, అదే సమయంలో భూమి రక్షణకు బాధ్యతా యుతంగా మెలిగే అవకాశాన్నీ అందిస్తుంది" అని అన్నారు.దీని ధర రూ.6000 నుంచి రూ.6750. అందుబాటులో ఉన్నాయని సచిన్ పార్టియల్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

అనంతలో దారుణం.. భార్యను చంపిన భర్త..

అమరావతి, సెప్టెంబర్ 17: అనంతపురం జిల్లాలోని తపోవనం సర్కిల్ లో భార్య సావిత్రమ్మను ఇనుపరాడ్డుతో భర్త రాజన్న కొట్టి చంపాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఘటనకు గల కారణాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. నిందితుడు రాజన్నను ఫోర్త్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

ఖమ్మం సంబరాలు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్-సిపి

ఖమ్మం, సెప్టెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించనున్న ఖమ్మం సంబరాలు సాంస్కృతిక కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యక్రమాలు తిలకించడానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ హోటళ్ల వారిచే 14 ఫుడ్ స్టాళ్లు ఏర్పాటుచేస్తున్నట్లు, అలాగే 6 గేమింగ్ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వారు అన్నారు. లైటింగ్, బారికేటింగ్, స్టేజ్ ఏర్పాట్లను వారు పరిశీలించారు. ప్రముఖ కళాకారులు హైపర్ ఆది, మోహన భోగరాజు సింహా, ఆదితిభావరాజు, జయంతి, అభిజిత్ తదితరులతో పాటు జిల్లా పర్యాటక శాఖ సమన్వయంతో పిల్లల డ్యాన్స్ కార్యక్రమాలు వుంటాయని అన్నారు. కార్యక్రమాలు సా. 5.00 గంటల నుండి రా. 9.00 గంటల వరకు జరుగుతాయని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, మునిసిపల్ ఏఇ సతీష్, అధికారులు తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వేములవాడ పట్టణంలో శనివారం స్థానిక భీమేశ్వర ఆలయ సమీపంలో గల నటరాజస్వామి విగ్రహ వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు భరతమాత చిత్రపటం తో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం వక్తలు మాట్లాడుతూ నిజాం దుర్మార్గమైన పాలను గురించి రజాకర్ల అరాచకాల ఆగడాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు రాధాకిషన్, విశ్రాంతి ఉపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, గడప కిషోర్ రావు ,నాగుల రాములు గౌడ్ , గోపాల కృష్ణ సరిపెల్లి రాకేష్ ,తేజ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిప్రారంభించిన ;మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా స్వచ్ఛత పై అవగాహన ర్యాలీ నిమున్సిపల్ చైర్ రామతీర్థపు మాధవి రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్బేజ్ మరియు ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 128 మున్సిపాలిటీల్లో స్వచ్ఛత మున్సిపాలిటీలుగా 12 మున్సిపాలిటీ లను ఎంపిక చేయడం జరిగిందని ప్రజల సహకారం వల్ల మన వేముల వాడ మున్సిపాలిటీ ఈ 12 మున్సిపాలిటీలో ఉందని పట్టణ లో విలీన గ్రామాల్లో ప్రతి ఒక్క వార్డుకు ఒక స్వచ్ఛ ఆటో కేటాయించడం జరిగిందని ప్రజలందరూ రోడ్డుపై చెత్త వెయ్యకుండా తడి చెత్తగా మరియు పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా బ్యాన్ చేసినందున ఎవరు కూడా ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సంచులను వాడి ప్లాస్టిక్ రహిత పట్టణము గా మన వేములవాడ ముందు ఉండేందుకు కృషి చేయాలని ప్రజల సహకారం ఉంటేనే స్వచ్ఛత మరియు ప్లాస్టిక్ రహిత పట్టణంగా మనకు మొదటి ర్యాంకు వస్తుందని ఆర్పీలు కూడా ప్రతి ఇంటింటికి తిరిగి స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటింగ్ నిర్వహిస్తున్నారని ఈ ఓటింగ్ లో ప్రజలందరూ పాల్గొని స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు వచ్చే విధంగా అందరు కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్యామ్ సుందర్ రావు , కౌన్సిలర్లు నరాల శేఖర్ గోలి మహేష్ ,కొండ పావని నర్సయ్యసానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ,మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి-సర్పంచ్ నవీన రాజు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా స్వచ్ఛత పై అవగాహన ర్యాలీ నిమున్సిపల్ చైర్ రామతీర్థపు మాధవి రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్బేజ్ మరియు ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 128 మున్సిపాలిటీల్లో స్వచ్ఛత మున్సిపాలిటీలుగా 12 మున్సిపాలిటీ లను ఎంపిక చేయడం జరిగిందని ప్రజల సహకారం వల్ల మన వేముల వాడ మున్సిపాలిటీ ఈ 12 మున్సిపాలిటీలో ఉందని పట్టణ లో విలీన గ్రామాల్లో ప్రతి ఒక్క వార్డుకు ఒక స్వచ్ఛ ఆటో కేటాయించడం జరిగిందని ప్రజలందరూ రోడ్డుపై చెత్త వెయ్యకుండా తడి చెత్తగా మరియు పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా బ్యాన్ చేసినందున ఎవరు కూడా ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సంచులను వాడి ప్లాస్టిక్ రహిత పట్టణము గా మన వేములవాడ ముందు ఉండేందుకు కృషి చేయాలని ప్రజల సహకారం ఉంటేనే స్వచ్ఛత మరియు ప్లాస్టిక్ రహిత పట్టణంగా మనకు మొదటి ర్యాంకు వస్తుందని ఆర్పీలు కూడా ప్రతి ఇంటింటికి తిరిగి స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటింగ్ నిర్వహిస్తున్నారని ఈ ఓటింగ్ లో ప్రజలందరూ పాల్గొని స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు వచ్చే విధంగా అందరు కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్యామ్ సుందర్ రావు , కౌన్సిలర్లు నరాల శేఖర్ గోలి మహేష్ ,కొండ పావని నర్సయ్యసానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ,మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు

కరీంనగర్, సెప్టెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి): స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్ ప్రాంగణంలో నిర్వహింఎ బడిన తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి రెడ్డి పాల్గొన్నారు .ఆయన ముందు గా వేదిక మీద ఏర్పాటు చేసిన తెలంగాణ అమరులకు తెలంగాణ తల్లికి పూలమాల వేశారు .జాతీయ జెండాను ఎగురవేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందజంలో ఉందని మరియు శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందని అందుకు కారణం అధికారులు , ప్రజల సమన్వయం అని తెలుపుతూ మరియు చాలాఆదర్శప్రాయంగా ఉందని తెలిపారు . అట్టడగుస్థాయి ప్రజలకు మరియు పేదరిక నిర్మూలనకై అనేక కార్యక్రమాలను చేపడుతుందని మరియు సంక్షేమ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున అమలుపరుస్తు సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు పయనిస్తుందని చెప్పారు . తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రజలకు ఒక గొప్ప వరమని మరియు ఆర్థిక మూలాలను పటిష్ట పర్చుకోవచ్చునని మరియు అభివృద్ధిని చాలా సాధించవచ్చని చెప్పారు. నేడు నిజాంల పాలన నుండి విముక్తి పొందిన రోజు అని మరియు అమరులు వారి జీవితాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ పోరాటానికై తీవ్రంగా శ్రమించి ఆదర్శనీయమైన ఫలితాలను ప్రత్యేకంగా విముక్తి కల్పించారని చెప్పారు . నిజాంల నియంకుశ పాలన నుండి చరమగీతం పాడిన రోజని గుర్తుచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికమైన వనరులు ఉన్నాయని వాటన్నింటిని కూడా సద్వినియోగం చేసుకొని అగ్రగామిగా నిలుపాలన్నదే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కల అని తెలుపుతూ అమరుల పోరాటల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అని తెలుపుతూ వారు చేసిన త్యాగాలు మరవలేనివని అభివర్ణిస్తూ వారందరికి ఎల్లప్పుడు నివాళి అర్పించి వారు నిర్దేశించిన మార్గాలను అనుసరించి సత్ఫలితాలను సాధించి ముందంజలో ఉండాలని చెప్పారు . వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన జై తెలంగాణ , జై జై తెలంగాణ , తెలంగాణ అమరవీరులకు జోహారులు , జై తెలంగాణ తల్లి , జై జయశంకర్ సార్ , నా తెలంగాణ కోటి రతనాల వీణ నినాదాలతో ప్రాంగణం మారుమ్రోగింది . విద్యార్థులు వివిధ కళాకృతుల ద్వారా ప్రదర్శించిన మన రాష్ట్రం మన తెలంగాణ మన అభివృద్ధి " నృత్య ప్రదర్శనఆలోచింపచేసింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ , కళశాలల ప్రిన్సిపాల్స్ , ఉపాధ్యాయులు , అధ్యాపకులు , తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

ఇండియా ఇట్‌మి 2022లో కాన్ఫరెన్స్ సదస్సు

హైదరాబాద్, సెప్టెంబర్ 17: టెక్స్‌టైల్ పరిశ్రమ అంటువ్యాధి అనంతర ప్రపంచం వైపు మొగ్గు చూపుతున్నందున, పరిహారం కోసం పునరుద్ధరణ ఇప్పటికే దాని వేగం పుంజుకోవడం ప్రారంభించింది. భారతదేశం ఇట్‌మి సొసైటీ 11వ ఎడిషన్‌ను 2022 డిసెంబరు 08 నుండి 13 వరకు ఇండియా ఎక్స్‌పోజిషన్ మార్ట్ లిమిటెడ్, నోయిడా, న్యూ ఢిల్లీలో నిర్వహిస్తున్నందున, ప్రపంచాన్ని ఈ విజయపథంలో నడిపిస్తోంది. వ్యక్తిగతంగా జరిగే సంఘటనలతో, వ్యాపార ప్రదర్శనల ప్రపంచానికి వ్యాపారాలు మళ్లీ పరిచయం చేయబడుతున్నాయి. ప్రస్తుతానికి, మునుపెన్నడూ లేనంతగా, వ్యక్తిగతంగా బ్రాండ్ ప్రాతినిధ్యం వినియోగదారుపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. మరియు అనేక ఇతర అంశాలు భారతదేశం ఇట్‌మి 2022 విజయానికి దోహదపడుతున్నప్పటికీ, దాని మొదటి ప్రాధాన్యత ఎల్లప్పుడూ దానిలో పాల్గొనేవారు ఉ సందర్శకులను నిమగ్నమై ఉంచడం. ఇప్పుడు, ఇది ఏ విధంగానూ వేదిక వద్ద థియేటర్‌ను నిర్వహించడంలో సూచన కాదు, కానీ కేవలం ఆవిష్కరణ, శ్రేష్ఠత మరియు విజయం యొక్క విలువలతో ఎల్లప్పుడూ నిర్వచించబడే భారతదేశం ఇట్‌మి2022ని గుర్తించడం. మరియు భారతదేశ ఇట్‌మి సొసైటీ ప్రపంచ దృగ్విషయంగా పరిణామం చెందడంతో, ఈ విలువలలో లోతుగా ఇమిడి ఉన్న తత్వశాస్త్రంతో, భారతదేశ ఇట్‌మి సొసైటీ తన 40వ సంవత్సరానికి విప్లవాత్మక మార్గాన్ని తెరిచింది. అంతర్జాతీయవాదం, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలను చేరుకోవడం. అందువల్ల, డిజైన్, వ్యక్తులు మరియు ప్రత్యక్ష అనుభవాల యొక్క సమగ్ర వ్యూహాన్ని అమలు చేయడం ద్వారా, దాని 22 అధ్యాయాలలో, భారతదేశం ఇట్‌మి 2022 కూడా పాల్గొనేవారికి మరియు సందర్శకులకు, ఈవెంట్ రోజులలో వరుసలో ఉన్న అనేక కార్యక్రమాలను అందిస్తుంది. ఇవి క్రింది విధంగా ఉన్నాయి: పలు అంశాలపై ముఖ్య వక్తలచే కార్యక్రమంలో చర్చించబడుతాయని అన్నారు.డిసెంబరు 9న లాట్ సైజ్ 1 టెక్స్‌టైల్ ఉత్పత్తి కోసం భారతీయ సందర్భంలో మైక్రోఫ్యాక్టరీలలో సర్క్యులర్ ఎకానమిపై సెషన్. - డిసెంబర్ 11న దేశంలో ఇంధన రంగానికి సంబంధించిన మిశ్రమ అంశాలపై, - డిసెంబర్ 12న టెక్నికల్ టెక్స్‌టైల్స్ కోసం కస్టమైజ్డ్ జాయినింగ్ టెక్నాలజీస్ కార్యక్రమాలు కొనసాగుతాయని సంస్థ నిర్వహకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

మహిళా సంఘాలు కోటోలో తమ నిజమైన స్థలాన్ని కనుగొంటాయి

హైదరాబాద్, సెప్టెంబర్ 17: సోషల్ మీడియా ప్రభావశీలులు తమ కమ్యూనిటీలను కోటోలో నిర్మించుకోవడంతో పాటు, వెబ్2 ప్లాట్‌ఫారమ్‌లలో లేదా ఆఫ్‌లైన్ కమ్యూనిటీలుగా ఉన్న అనేక మహిళా సంఘాలకు వేదిక నిలయంగా మారింది. ప్రయాణం, ట్రెక్కింగ్, కళ, తల్లిదండ్రుల సమూహాలకు వ్యక్తిగత ఆర్థిక సహాయం మరియు మానసిక, లైంగిక శ్రేయస్సు గురించి చర్చించే వారికి మద్దతు సమూహాలు వంటి సాధారణ ఆసక్తుల చుట్టూ నిర్మించబడిన ప్రత్యేక సంఘాలు, విభిన్న కమ్యూనిటీలు ఎటువంటి తీర్పు లేకుండా స్వేచ్ఛగా సంభాషించడానికి కోటోను తమ గమ్యస్థానంగా ఎంచుకున్నాయి.కోటో సహ-వ్యవస్థాపకురాలు అపర్ణా ఆచారేకర్ మాట్లాడుతూ, "అభివృద్ధి చెందుతున్న, మద్దతు ఇచ్చే సంఘంలో భాగం కావడం వల్ల మహిళలుగా మనలో ప్రతీ ఒక్కరిలోని ఉత్తమమైన వాటిని బయటకు తీసుకురాగల సామర్థ్యం ఉంది. ఆసక్తి ఉన్న ప్రాంతాల నుండి కొన్ని అత్యంత శక్తివంతమైన మహిళా సంఘాలు కలిసి రావడానికి తమ వేదికగా కోటోను ఎంచుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము'' అని అన్నారు.ఇప్పటికే ఉన్న కమ్యూనిటీలు కోటోలో ఎలా అభివృద్ధి చెందవచ్చంటే.. కోటో (ఇనీబినీ) కమ్యూనిటీ సృష్టికర్తలకు ఉచిత మరియు సురక్షితమైన స్థలంలో నెట్‌వర్క్‌ను నిర్మించడమే కాకుండా చెల్లింపు సంఘాలను సృష్టించడం, చెల్లింపు సేవలను అందించడం లేదా సామాజిక వాణిజ్యం ద్వారా డబ్బు ఆర్జించే అవకాశాన్ని అందిస్తుంది. డిస్కవరీ, సరైన ప్రేక్షకులకు సిఫార్సు, బ్రాండ్ అసోసియేషన్‌లకు మించిన మానిటైజేషన్ మార్గాలు అలాగే పూర్తి పారదర్శకత వారి కమ్యూనిటీ యాజమాన్యం కోటో ప్రత్యేక లక్షణాలు. దాని ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి, కోటో స్పేస్‌లను నిర్మించే మరియు సంభాషణలను ట్రిగ్గర్ చేసే కమ్యూనిటీ క్రియేటర్‌లకు ప్లాట్‌ఫారమ్ కల్పించడమే కాకుండా వీర్-టు-వీర్ ఇంటరాక్షన్‌లలో పాల్గొనడానికి మరియు రివార్డ్‌లను సంపాదించే అవకాశాన్ని పొందే వారి సభ్యులకు కూడా అవకాశం ఇస్తుంది. ప్లాట్‌ఫారమ్‌ను ఎందుకు ఎంచుకున్నారనే దాని గురించి కోటో (ఇనీబినీ)లో ఆన్‌బోర్డ్ చేసిన కమ్యూనిటీలు చెప్పేవేంటంటే..(స్ట్రీరైడ్స్ షేర్స్ అని పిలువబడే మహిళా బైకర్ల సంఘాన్ని నడుపుతోన్న హైదరాబాద్‌కు చెందిన అర్చనా చిగుళ్లపల్లి మాట్లాడుతూ.. మహిళల బైక్ రైడర్‌లను సాధార